www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:29, శుక్రవారం, 17.11.2023

## నేడు తెలంగాణకు అమిత్‌షా

- రేపు బీజేపీ మేనిఫెస్టో రిలీజ్
- ఆపై పలు సభలకు హాజరు
- ఎల్లుండి రాష్ట్రానికి నడ్డా
- మల్కాజ్ గిరిలో రోడ్డుషో



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

బీజేపీ అగ్రనేత, కేంద్ర మంత్రి హోంశాఖ మంత్రి అమిత్ షా శుక్రవారం రాత్రి తెలంగాణకు వస్తున్నారు. రాత్రి 10 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి ఆయన చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఐటీసీ కాకతయ హోటల్ కు వెళ్లి రాత్రి అక్కడే బస చేయనున్నారు. 18వ తేదీన ఉదయం 10:30 గంటలకు హోటల్ కత్రియకు

..మిగతా 2 లో



## కేంద్రంలో వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే..

- కేంద్ర ప్రభుత్వంలో బీఆర్ఎస్ ది కీలక పాత్ర
- ప్రజాశ్వీరాద సభల్లో సీఎం కేసీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు
- 'రైతు బంధు' కావాలా? కాంగ్రెస్ 'రాబంధు' కావాలా?
- సీఎం కేసీఆర్ నర్సాపూర్ సభలో బుల్లెట్ల కలకలం
- అలర్ట్ అయిన పోలీసులు, ఒకరి అరెస్ట్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో గులాబీ పార్టీ (బీఆర్ఎస్) దళపతి, సీఎం కేసీఆర్‌స్పీడ్ పెంచారు. వరుసగా బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొంటూ గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతున్నారు. సామెతలతో సెటైర్లు.. ప్రత్యర్థులపై మాటల తూటాలు.. కాస్త సెంటిమెంట్‌ను జోడిస్తూనే జాతీయ పార్టీల తీరును గులాబీ బాస్ సీఎం కేసీఆర్ ఎండగడుతున్నారు. గురువారం ఆదిలాబాద్, బోథ్, నిజామాబాద్ రూరల్, నర్సాపూర్ సభల్లో పాల్గొని మాట్లాడారు. ప్రతీ సభలోనూ బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూనే.. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు. అలాగే తెలంగాణకు బీజేపీ అన్యాయం చేస్తోందంటూ మండిపడ్డారు. ఐదు సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే ఎన్నికలు మీ తలరాతలు మారుస్తాయని ఎన్నికల సమయంలో ఆగమాగం కావద్దని అభ్యర్థుల గుణ గణాలు, పార్టీల చరిత్ర కూడా చూడాలని సూచించారు. కాంగ్రెస్ పాలనలో మనలో తీవ్రంగా ఘోష పెట్టిందని, ఎరువుల, విత్తనాల, కరెంటు కోసం ప్రతి విషయంలో మనం తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని ఆరోపించారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఆ పార్టీ జాతీయ నాయకుడు ధరణిని బంగాళాఖాతంలో పడేస్తాడని అన్నారు. ధరణి పోతే మళ్లీ తిరిగి పాత రోజులే వస్తాయని వీఆర్వోలు, అధికారులు లంచాలకు పట్టి పీడిస్తారని అన్నారు. ప్రభుత్వ పథకాలు కొనసాగాలంటే తిరిగి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. అబద్ధాలు చెప్పడంలో కాంగ్రెస్ వాళ్లు మొనగాళ్లు అని వాళ్ల మాటలు విని మోసపోవద్దని అన్నారు. రేవంత్ రెడ్డికి ఓటుతో గుణపాఠం చెప్పాలని సూచించారు. అనంతరం మంత్రి హరీశ్ మాట్లాడుతూ... తెలంగాణ మేమే ఇచ్చినం అని చిదంబరం అంటున్నారని ప్రజలు పోరాటం చేసి

..మిగతా 2 లో



## కేసీఆర్, మల్లారెడ్డి ఇద్దరూ తోడుదొంగలే..

- చెరువులను మింగిన ఘనుడు మల్లారెడ్డి
- 'కాంగ్రెస్ విజయభేరి' లో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి
- తెలంగాణ లో పేదల పరిస్థితి దారుణమంటూ ఆవేదన
- హైదరాబాద్‌కు గోదావరి జలాలు తెచ్చింది కాంగ్రెస్
- ఈ ఎన్నికలు యావత్‌దేశ చరిత్రను మలుపు తిప్పేవి
- ప్రజల తెలంగాణ కావాలని క్యాడర్ కొట్లాడాలి

> "
> చెరువుల పక్కన భూములు కొని.. చెరువులను మింగిన ఘనుడు మల్లారెడ్డి అని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని జవహర్ నగర్ లో జరిగిన కాంగ్రెస్ విజయ భేరి సభలో ప్రసంగించారు. పేదలపై ప్రతాపం చూపే అధికారులు.. చెరువులను మింగిన మల్లారెడ్డిపై చర్యలెందుకు తీసుకోరని ప్రశ్నించారు. నియోజకవవర్గంలో మల్లారెడ్డి పేదోళ్ల గుడిసెలు కూల్చి వారికి నిలువ నీడ లేకుండా చేసిండు అని విమర్శించారు. జవహర్ నగర్ నుంచి డంపింగ్ యార్డ్ ను తరలించేందుకు కోర్టుకు వెళ్లి ఆదేశాలు తీసుకొచ్చినా కూడా ప్రభుత్వం తరలించలేదన్నారు. కేసీఆర్, మల్లారెడ్డి తొడుదొంగల్లా దోచుకుంటున్నారు అని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. టికెట్లు అమ్ముకున్న మల్లారెడ్డికి కేసీఆర్ మళ్లీ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చాడు...కేసీఆర్ ఎన్ని వందల కోట్లకు టికెట్ అమ్ముకున్నారని విమర్శించారు. మేడ్చల్ కు ఐటీ కంపెనీలు తెస్తామన్న హామీని తుంగలో తొక్కారు అని ఆరోపించారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు. కేసీఆర్ లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కుంగిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ ఆగమైందన్నారు. తెలంగాణను ఆగం చేసిన కేసీఆర్ ను పొలిమేరలు దాటే వరకు తరమాలి అని పిలుపునిచ్చారు. తెలంగాణలో పేదల పరిస్థితి దారుణంగా ఉందని, ఈ ధరలు, ఈ పాలనతో బతికే పరిస్థితి లేదని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని రేవంత్ రెడ్డి అన్నారు.

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదలను ఆదుకుంటామన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి నెల రూ.2,500 అందిస్తామన్నారు. రైతులకు ఇరవై నాలుగు గంటల ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో రూ.400గా ఉన్న గ్యాస్ సిలిండర్ ధర ఇప్పుడు రూ.1200కు చేరుకుందన్నారు. తాము అధికారంలోకి రాగానే ఉపాధి హామీ పనికి వెళ్లే ప్రతి ఒక్కరికి రూ.12వేలు అందిస్తామన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. మేడ్చల్ కు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఎందుకు రాలేదు పదేళ్లు అధికారంలో ఉన్నా బీఆరెస్ మేడ్చల్ కు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇవ్వలేదు అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం మేడ్చల్ లో జరిగిన కాంగ్రెస్ విజయ భేరి సభలో ప్రసంగించారు. పేదోళ్ల బిడ్డలు చదువుకుంటే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని అందుకే డిగ్రీ కాలేజీ ఇవ్వలేదని మండిపడ్డారు. మంత్రిగా ఉన్నా మాల్లారెడ్డితో నియోజకవర్గానికి

..మిగతా 2 లో



క్లీన్ ఇమేజ్' ఉన్న 'కోమటిరెడ్డి' కావాలా..

## కమీషన్ల 'కూసుకుంట్ల' కావాలా..?

- మునుగోడు ప్రజలు ఆలోచించి ఓటెయ్యాలి
- నా రాజీనామాతోనే మునుగోడుకు నిధులు
- కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

..మిగతా 3 లో

## బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకే వర్గం కోసం పనిచేస్తున్నాయి



- ఉత్సవాలు జరుపుకోవాలంటే పోలీసుల నుంచి అన్ని శాఖల అనుమతి తీసుకోవాలా
- కరీంనగర్ ఎంపీ బండి సంజయ్

**విశాల భారతి,హైదరాబాద్ :**

రాష్ట్రంలో ఓట్ల కోసం కేసీఆర్, కేటీఆర్ దేనికైనా దిగజారతారని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు బీజేపీ అభ్యర్థి నందీశ్వర్ గౌడ్ ప్రచారానికి బండి హెలిప్యాడ్ ద్వారా అక్కడికి చేరుకున్నారు. అనంతరం ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన తెలంగాణలో వినాయక చవితి, దసరా ఉత్సవాలు జరుపుకోవాలంటే పోలీసుల నుంచి అన్ని శాఖల అనుమతి కచ్చితంగా తీసుకోవాల్సి ఉంటోందని మండిపడ్డారు. ఎన్నికలు వస్తే తండ్రి కుమారులు హద్దు అదుపు లేకుండా మాట్లాడతారని ధ్వజమెత్తారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల బతుకులు నాశనం చేశారని విమర్శించారు. అలాంటి వ్యక్తిని అల్లాతో సమానంగా ఎలా అనుకుంటున్నారోనని ప్రశ్నించారు. అవకాశం వస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మారుస్తానని కేసీఆర్ అన్నారని ఆరోపించారు. ఆయనకు అవసరం వస్తే రామాయణాన్ని కూడా మారుస్తారని దుయ్యబట్టారు. కాంగ్రెస్, బీఆర్ఎస్లు ఒకే వర్గం కోసం ప్రయత్నం చేస్తున్నాయని బండి సంజయ్ ఆరోపించారు.



## ఓటర్లు@ 3. 26 కోట్లు

### మూడో వంతు ఓటర్లు ఆ వయస్సు వారే

- పురుషులు 1,62, 98,418
- మహిళలు 1,63,1705... ఇతరులు 2676

**విశాలభారతి స్టేట్ బ్యూరో:**

శాసనసభ ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడుతోంది. ఈ నెల 30వ తేదీన ఓటర్లు తమ తీర్పును.. ఈవీఎం యంత్రాల్లో నిక్షిప్తం చేయనున్నారు. ఈ మారు ఎన్నికల్లో మూడు కోట్లా 26 లక్షలా 2799 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. అందులో పురుషులు కోటీ 62 లక్షలా 98 వేలా 418 మంది, మహిళలు కోటీ 63 లక్షలా 1705 మంది ఉన్నారు. ఇతరులు 2676 మంది ఉన్నారు.

మొదటి సారి ఓటుహక్కు వినియోగించుకోనున్న వారి సంఖ్య దాదాపు పది లక్షల వరకు ఉంది. ఓటర్ల జాబితాలో 18 నుంచి 19 ఏళ్ల మధ్య వయసున్న ఓటర్ల సంఖ్య 9,99,667. మొదటి సారి యువ ఓటర్లు ఎక్కువ మంది తమ ఓటుహక్కు నమోదు చేసుకున్నారు. ఇక 20 నుంచి 29 సంవత్సరాల మధ్య వయసున్న ఓటర్ల సంఖ్య 64 లక్షలా 36 వేలా 335గా ఉంది. రాష్ట్రంలోని ఓటర్లలో 30 నుంచి 39 ఏళ్ల మధ్య ఉన్న ఓటర్ల సంఖ్య అధికంగా ఉంది. మొత్తం మూడు కోట్లా 26 లక్షలకు పైగా ఓటర్లు ఉండగా.. అందులో 30 నుంచి 39 ఏళ్ల మధ్య వయసున్న వారే 92 లక్షలా 93 వేలా 393 మంది ఉన్నారు. 40 నుంచి 49 సంవత్సరాల మధ్య వయసున్న ఓటర్ల సంఖ్య 66 లక్షలా 96 వేలా 89గా ఉంది. ఈ రెండు వయస్సుల వారిని కలిపితే వారి సంఖ్య కోటిన్నర దాటుతుంది. మొత్తం మూడు కోట్లా 26 లక్షలకు పైగా ఓటర్లలో.. 30 నుంచి 49 ఏళ్ల మధ్య వయసు ఉన్న ఓటర్ల సంఖ్య కోటీ 59 లక్షలా 89 482గా ఉంది.

అంటే మొత్తం ఓటర్లలో దాదాపు సగం మంది 30 నుంచి 49 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారే ఉన్నారు. వారికి 20 నుంచి 29 ఏళ్ల మధ్య వయస్సు వారిని కూడా కలిపితే ఆ సంఖ్య ఏకంగా రెండు కోట్ల 24 లక్షల 25 వేల 817గా ఉంది. అంటే మూడో వంతు ఓటర్లు 20 నుంచి 49 ఏళ్ల మధ్య వయస్సు వారే ఉన్నారు. ఇక 50 నుంచి 59 ఏళ్ల మధ్య 45 లక్షల 66 వేల 306 మంది.. 60 నుంచి 69 ఏళ్ల మధ్య వయస్సు వారు 27 లక్షల 72 వేల 128 మంది ఉన్నారు.

70 నుంచి 79 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ఓటర్ల సంఖ్య 13 లక్షల 98 వేల 511 గా ఉంది. 80 ఏళ్లు పైబడిన ఓటర్ల సంఖ్య నాలుగు లక్షల 40 వేల 371. రాష్ట్రంలో మొదటిసారి పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉంది. నియోజకవర్గాల వారీగా చూస్తే మొత్తం 119 నియోజకవర్గాలకు గాను ఏకంగా 76 నియోజకవర్గాల్లో మహిళా ఓటర్ల సంఖ్యే ఎక్కువగా ఉంది. 33 జిల్లాలకు గాను 26 జిల్లాల్లో మహిళా ఓటర్లు పురుషుల కంటే ఎక్కువగా ఉన్నారు.

## 'సారు, కారు'తో ఎర్రబెల్లి బేజారు!

- కేసీఆర్ సభతో బీఆర్ఎస్ పై మరింత వ్యతిరేకత
- కారు కంటే సైకిలే బెటరుండెనంటున్న 'ఎర్రబెల్లి' అనుచరులు
- 'అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి' లా దయాకర్ పరిస్థితి
- ఎక్కడికి వెళ్లినా యశస్విని రెడ్డికి ప్రజల నీరాజనాలు



**పాలకుర్తి, విశాల భారతి:**

'సారు.. కారు.. సర్కారు' ఇది ఇప్పటివరకు బీఆర్ఎస్ చెబుతూ వచ్చిన సక్సెస్ ఫార్ములా. కానీ ఈసారి ఈ ఫార్ములా బీఆర్ఎస్ అభ్యర్థుల పాలిట శాపంగా మారింది. రాష్ట్రంలో సారూ, కారు పేర్లను చెబితే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో సారూ (కేసీఆర్) పేరు చెప్పాలంటే బీఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థులు జంకుతున్నారు. ఎన్నికల గుర్తు కాబట్టి తప్పని పరిస్థితుల్లో 'కారు' పేరు తీస్తున్నారే తప్ప పార్టీ సింబల్ గురించి చెప్పాలంటే వణుకుతున్నారు. ఇక ఇదే పరిస్థితి పాలకుర్తి నియోజకవర్గంలో కూడా కనిపిస్తోంది. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు కూడా 'సారు, కారు' తో బేజారవుతున్నారు.

**కారు కంటే సైకిలే బెటర్!**

ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్న మంత్రి ఎర్రబెల్లికి ఎక్కడికి వెళ్లినా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రచారంలో ఆయన

..మిగతా 2 లో



# కేంద్రంలో వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే..

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ సాధించుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ముందే తెలంగాణ ఇచ్చి ఉంటే వందల మంది విద్యార్థుల ప్రాణాలు కాపాడుకునే వాళ్ళమని, రేవంత్ రెడ్డి సోనియాను బలి దేవత అని కుర్చీ కోసం మాట మార్చాడని తెలిపారు. బీజేపీ కాంగ్రెస్ పార్టీలను నమ్మి మోసపోవద్దని సూచించారు. ధరణి వద్దు అన్నవాళ్ళను బంగాళాఖాతంలో కలపాలని సూచించారు.
దేశానికి ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అందుకు కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా 24 గంటలపాటు కరెంటు ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలిపారు. తనకు బీఆర్ఎస్ టికెట్ ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన గాలి అనిల్ కుమార్ ప్రజా ఆశీర్వాద సభకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి గాలి అనిల్ కుమార్, మెదక్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మ్యాడం బాలకృష్ణ, నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగాయపల్లి గోపి, బీజేపీ రాష్ట్ర నాయకుడు గడిల శ్రీకాంత్ గౌడ్, రాజేశ్వరరావు దేశ్ పాండే, కౌన్సిలర్ సునీత బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింగ్ రావు అజ్మత్ తదితరులు కేసిఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కేంద్రానికి వంద ఉత్తరాలు రాసినా ఒక్క మెడికల్ కాలేజీ కూడా ఇవ్వలేదన్నారు కేసీఆర్. అలాంటి బీజేపీకి ఒక్క ఓటు కూడా వేయొద్దన్నారు. కేంద్రంలో రాబోయేది సంకీర్ణ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు కేసీఆర్. కాంగ్రెస్ చేసిన తప్పిదాలతో 58 ఏండ్లు అరిగోసపడ్డామని కేసీఆర్అన్నారు. తెలంగాణ ఇవ్వకుండా కాంగ్రెస్ ధోఖా చేసిందని.. అలాంటి పార్టీని మళ్లీ నమ్మి మోసపోవద్దని పిలుపునిచ్చారు. పెట్టుబడి సాయంగా రైతు బంధు.. 24 గంటల పాటు ఉచిత కరెంట్.. సంక్షేమ పథకాల అమలును ప్రజలకు వివరించిన కేసీఆర్.. లేటెస్ట్‌గా జాతీయ రాజకీయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో సంకీర్ణం ఖాయమన్నారు. అసెంబ్లీతో పాటు పార్లమెంట్ ఎన్నికలకు కూడా ఇప్పటినుంచే ప్రజల్ని ప్రిపేర్ చేస్తున్నట్టు కనిపించింది. మొత్తానికి గులాబీ బాస్ స్పీచ్.. టాక్ ఆఫ్ ది స్టేట్‌గా మారింది.

**కేసీఆర్ సభలో బుల్లెట్ల కలకలం..**

ఇదిలా ఉంటే.. మెదక్ జిల్లా, నర్సాపూర్ సీఎం కేసీఆర్ సభలో బుల్లెట్లు కలకలం రేపాయి. సభా ప్రగణంలోకి వచ్చిన అస్లాం అనే వ్యక్తి నుంచి రెండు బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ చెందిన అస్లాం అనే యువకుడిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు. బుల్లెట్ స్వాధీనం విషయాన్ని మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ధ్రువీకరించారు. ఈ ఘటనపై పూర్తిగా దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. కాగా.. కేసీఆర్ సభలో బుల్లెట్ల కలకలం రేపడంతో పోలీసులు భద్రతను పెంచారు. పకడ్బంధీగా బందోబస్తును నిర్వహిస్తున్నారు.

## సీఎం కేసీఆర్‌పై ఎలక్షన్ కమిషన్‌కు కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు

సీఎం కేసీఆర్ పై ఎలక్షన్ కమిషన్‌కు కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. బహిరంగ సభల్లో రెవెన్యూ అధికారులపై దుర్బాషలాడారని, అధికారులపై అవినీతి ముద్ర వేశారని ఫిర్యాదు చేసింది. సీఎం బహిరంగ సభల్లో ఇలా మాట్లాడితే శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడే భాషను కట్టడి చేయాలని సీఈవోను కాంగ్రెస్ నాయకులు కోరారు.ముఖ్యమంత్రి పదవిలో ఉండి బాధ్యతగా ఉండాలని కాంగ్రెస్ నేతలు కేసీఆర్‌ని కోరారు.

# కేసీఆర్, మల్లారెడ్డి ఇద్దరూ తోడుదొంగలే..

మొదటిపేజీ తరువాయి

ఎటువంటి ప్రయోజకనం కలుగలేదన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ హయాంలో జరిగిందే తప్ప బీఆరెస్ చేసిందేం లేదని విమర్శించారు. హైదరాబాద్ కు గోదావరి జలాలను తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకుంటే కేసీఆర్ పరిస్థితి ఏంటని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పదేళ్ల బీఆరెస్ పాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రజల్ని నమ్మించి మోసం చేసిన కేసీఆర్.. మళ్లీ మూడో సారి ముఖ్యమంత్రిని చేయాలని వస్తుండు అన్నారు. ఈ ఎన్నికలు దేశ చరిత్రను మలుపు తిప్పివి అన్నారు. ఇవి దొరల తెలంగాణకు... ప్రజల తెలంగాణకు మధ్య జరుగుతున్న ఎన్నికలు..దొరల తెలంగాణ కావాలో.. ప్రజా తెలంగాణ కావాలో తేల్చుకోండన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మేడ్చల్ కు డిగ్రీ కాలేజీ, వందపడకల హాస్పిటల్ తెచ్చే బాధ్యత మాదన్నారు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరిన ఐదుగురు కార్పొరేటర్లు**

మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని బొడుప్పల్ మున్సిపాలిటీకి చెందిన ఐదుగురు కార్పొరేటర్లు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో 23 డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్, ఒకటవ డివిజన్ కార్పోరేటర్ బింగి జంగయ్య యాదవ్,13 వ డివిజన్ కార్పోరేటర్ దానగళ్ల అనితాయాదగిరి, 20 వ డివిజన్ కార్పోరేటర్ జడిగే మహేందర్ యాదవ్,24 వ డివిజన్ కార్పోరేటర్ గుర్రాల రమా వెంకటేష్ యాదవ్ ఉన్నారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరికలు**

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ లో చేరిన పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రాఘవరావు, మహబూబాబాద్ నియోజకవర్గానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ చల్లా లింగా రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

# నేడు తెలంగాణకు అమిత్‌షా

మొదటిపేజీ తరువాయి

చేరుకుని మేనిఫెస్టోను ఆయన రిలీజ్ చేస్తారు. 11:30 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి బేగంపేటకు చేరుకుని గద్వాల జిల్లాలో నిర్వహించే సకలజనుల విజయసంకల్ప సభలో ఆయన పాల్గొంటారు. మధ్యాహ్నం 12:40 గంటల నుంచి 1:20 వరకు ఈ సభ జరగనుంది. అనంతరం అక్కడి నుంచి హెలికాప్టర్ లో బయలుదేరి నేరుగా నల్లగొండ జిల్లాకు ఆయన వెళ్లనున్నారు. మధ్యాహ్నం 2:40 గంటల నుంచి మధ్యాహ్నం 3:20 వరకు వరకు సభలో పాల్గొంటారు. ఆ సభ ముగిశాక అక్కడి నుంచి నేరుగా వరంగల్ కు వెళ్తారు. సాయంత్రం 4:15 గంటల నుంచి 4:55 వరకు అక్కడి సభలో షా పాల్గొంటారు. ఆ సభ ముగిశాక అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 5:50 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్ లో మాదిగ రిజర్వేషన్ల పోరాట సమితితో పాటు అన్ని అనుబంధ విభాగాలతో నిర్వహించే జాతీయ సమావేశానికి ఆయన హాజరవుతారు. సాయంత్రం 6:10 గంటల నుంచి 7:10 గంటల వరకు ఈ సమావేశం సాగనుంది. ఈ సమావేశం అనంతరం ఆయన నేరుగా అహ్మదాబాద్ కు వెళ్తారు.

19న రాష్ట్రానికి నడ్డా

బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఈనెల 19వ తేదీన తెలంగాణకు వస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి ఆయన చేరుకుంటారు. అక్కడి నుంచి ఆయన హెలికాప్టర్ ద్వారా నారాయణపేటలో నిర్వహించే బహిరంగ సభకు వెళ్లనున్నారు. మధ్యాహ్నం 1 గంటల నుంచి 2 గంటల వరకు సభలో నడ్డా పాల్గొంటారు. ఆ సభ తర్వాత చేవెళ్లలో నిర్వహించే సభకు ఆయన వెళ్తున్నారు. ఈ సభ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరగనుంది. ఆ సభ ముగిసిన అనంతరం ఆయన తిరిగి బేగంపేటకు చేరుకుని మల్కాజ్ గిరిలో నిర్వహించే రోడ్ షోలో ఆయన పాల్గొంటారు. సాయంత్రం 6:30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ రోడ్ షో కొనసాగనుంది. రోడ్ షో ముగిశాక ఆయన తిరిగి ఢిల్లీ తిరుగుపయనం కానున్నారు.





# ‘సారు, కారు’తో ఎర్రబెల్లి బేజారు!

మొదటిపేజీ తరువాయి

సారూ (కేసీఆర్) పేరు చెప్పినప్పడల్లా ప్రజల నుంచి చీదరింపులు ఎదురవుతున్నాయి. సీఎం కేసీఆర్ పేరు చెబితే నిరుద్యోగులు, యువకులు భగ్గుమంటున్నారు. అలాగే దళిత బంధు, గిరిజన బంధు విషయంలో దళితులు, గిరిజనులు కోపంగా ఉన్నారు. ఇక బీసీ బంధు అంటూ కేసీఆర్ తమల్ని మోసం చేశారని బీసీలు కూడా గుర్రుగా ఉన్నారు. ఇలా ఒక్కొక్క వర్గం కేసీఆర్ మీద తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సీఎం కేసీఆర్ పేరు చెప్పాలంటే వణుకుతున్నారని ఆ పార్టీకి చెందిన కొందరు నేతలు చెబుతున్నారు. 2018 ఎన్నికల్లో మొదటిసారి కారు గుర్తు మీద గెలిచిన ఎర్రబెల్లి.. ఈ సారి కారు గుర్తు అంటేనే భయపడుతున్నారనే టాక్ వినిపిస్తోంది. గతంలో సైకిల్ గుర్తు మీద ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఓ సారి ఎంపీగా గెలిచిన ఎర్రబెల్లికి రెండోసారి కారు గుర్తు మీద గెలవాలంటే మాత్రం కత్తిమీద సాములాగా మారింది. అందుకే కారు కంటే సైకిలే బెటర్ అని ఆయన తన సన్నిహితులతో అన్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ఉద్యమం తీవ్రంగా ఉన్న పరిస్థితుల్లో కూడా తాను సైకిల్ గుర్తు మీద గెలిచానని, కానీ కారు గుర్తుతో రెండోసారి గెలవడం కష్టంగా ఉందని ఆయన తన సన్నిహితులతో వాపోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇండిపెండెంట్ గా పోటీ చేసినా గట్టి పోటీ ఇచ్చే పరిస్థితి ఉండేదని, కారు గుర్తుతో కష్టాలు తప్పడం లేదని ఎర్రబెల్లి తన అనుచరులతో అన్నట్లు తెలుస్తోంది.

**‘అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి’**

బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ పార్టీలో చేరుతుండటంతో ఎర్రబెల్లి దయాకర్ రావు గుండెల్లో భయం మొదలైంది. 'ఆ పని చేసిన, ఈ పని చేసిన' అంటూ ఎర్రబెల్లి ఎన్ని చెప్పినా ప్రజలు వినే పరిస్థితుల్లో కనపడటం లేదు. ఈ నేపథ్యంలో మంత్రి ఈ నెల 14న సీఎం కేసీఆర్ ను తొర్రూరుకు తీసుకొచ్చారు. సీఎం కేసీఆర్ రాకతో బీఆర్ఎస్ నుంచి వలసలను ఆపవచ్చని, అలాగే తనకు బాగా హైప్ వస్తుందని ఎర్రబెల్లి భావించారు. కానీ మంత్రి పరిస్థితి అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి అన్నట్లుగా మారింది. హైప్ సంగతి పక్కన పెడితే తనకున్న పేరు కాస్త గంగలో కలిసే పరిస్థితి వచ్చిందని ఆ పార్టీకి చెందిన నేతలు అంటున్నారు. ఆ సభలో కేసీఆర్ పెద్దగా మాట్లాడిందేమీలేదని, దళిత బంధు, గిరిజన బంధు అంటూ మళ్లీ పాత రాగమే ఎత్తుకున్నారని వారు అంటున్నారు. దీంతో మాయ మాటలు చెప్పి తమని ఇంకా ఎన్నిసార్లు మోసం చేస్తారని, ఈసారి ఎట్టిపరిస్థితుల్లో కారుకు ఓటేసే ప్రసక్తే లేదని స్థానిక ఓటర్లు తేల్చిచెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే మార్పుకు మారుపేరుగా నిలిచే పోరుగడ్డవాసులు కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినిరెడ్డికి మద్దతుగా నిలుస్తున్నారు. ఆమె ఎక్కడికి వెళ్లినా నీరాజనాలు పలుకుతున్నారు. సామాజిక సేవా నేపథ్యం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన యశస్విని రెడ్డికి ఇక్కడి ప్రజలు రాజకీయంగా అండగా నిలుస్తున్నారు.





టీఎన్జీవో ఆధ్వర్యంలో

క్యాన్సర్ పేషంట్ల అటెండర్లకు

## ఆహారం అందజేత

**విశాల భారతి, సిటీ బ్యూరో:** టీఎన్జీవో హైదరాబాద్‌జిల్లా ప్రెసిడెంట్, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఫౌండర్‌డాక్టర్ సయ్యద్ మజీదుల్లా హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో గురువారం మెహదీ నవాజ్ జంగ్ క్యాన్సర్ ఆసుపత్రిలో 600 పేద అటెండర్లకు ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. ముజీబ్ మీడియాతో మాట్లాడుతూ తన తల్లిదండ్రుల ఆశీర్వాదంతో తన కుటుంబ సభ్యుల సంపూర్ణ మద్దతుతో, తాను ప్రతి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నానన్నారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఆస్పత్రి సీనియర్‌డాక్టర్ బెంజిమెన్ ,కేంద్ర సంఘం నాయకులు పర్వతాలు, చంద్రశేఖర్ జిల్లా సహ అధ్యక్షులు కే.ఆర్.రాజ్ కుమార్, సభ్యులు కుర్రాడి శ్రీనివాస్, వైదిక్ శస్త్ర, శ్రీధర్ నాయుడు, ముఖీం ఖురేషి, ఆస్పత్రి కోశాధికారి శేఖర్, జిల్లా ఏపీఆర్ఓ మహమ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్ మరియు హబీబ్ చావుష్ పాల్గొన్నారు.

# ఓటర్లు ఘాటర్లు..

- అది నిరూపించే సమయం ఆసన్నమైంది
- కొలువు రావాలంటే కేసీఆర్ కొలువు పోవాల్సిందే
- ప్రపంచంలోనే ఇంత అబద్ధాల నాయకుడు లేడు
- రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ఓటర్లు ఫూల్స్ కాదని, ఘాటర్లు అని నిరూపించుకునే సమయం ఆసన్నమైందని ఎంపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. సోమాజిగూడ మీడియా సెంటర్ లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అంత అబద్ధాల నాయకుడు ఎక్కడా లేరని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏవర్గం కూడా బీఆర్ఎస్ కు ఓటేసేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. కేసీఆర్ ఉద్యోగం ఊడటం ఖాయమని ఆయన మండిపడ్డారు. సందట్లో సడేమియాలాగా కాంగ్రెస్ ఎన్నికల్లో దూరుదామని ప్రయత్నాలు చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ ఎన్నికలు తెలంగాణ ప్రజల భవిష్యత్ తో ముడిపడి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం ప్రధాన సమస్యగా మారిందన్నారు. వారి సమస్యలు పరిష్కారం కావాలంటే బీజేపీయే ప్రత్యామ్నాయం అని యువత భావిస్తున్నారని తెలిపారు. తమ ఓటుతో కేసీఆర్ ను ఓడించాలని చూస్తున్నారన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూసి బతుకు భారంగా మారి జీవచ్ఛవంలా బతుకీడుస్తున్నారని విరుచుకుపడ్డారు. తెలంగాణలో 3 లక్షలకు పైగా ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని లక్ష్మణ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో మొత్తం 50 లక్షలకు పైగా నిరుద్యోగులు ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఉద్యోగాలు భర్తీ చేయకపోగా పది వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను మెడలు పంపి బయటకు పంపారని ధ్వజమెత్తారు. ఉద్యోగం పోయిన సీఎం కూతురికి మాత్రం దొడ్డిదారిన ఉద్యోగం ఇచ్చారని చురకలంటించారు. ట్విట్టర్ టిల్లు రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చామని గప్పాలు కొడుతున్నారని ఎద్దేవాచేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆలోచన చేయాలని లక్ష్మణ్ కోరారు. మొన్న ప్రవళిక ఆత్మహత్యను కూడా ప్రేమ నెపంతో దాటవేశారని, వారి ఉసురు



ఊరికే పోదని ఆయన ఫైరయ్యారు. తెలంగాణలో నిరుద్యోగులకు కొలువు రావాలంటే కేసీఆర్ కొలువు పోవాల్సిందేనని లక్ష్మణ్ వ్యాఖ్యానించారు.

# మోసం చేస్తే చంపేందుకైనా రెడీ



- 2018లో నా వ్యూహాలన్నీ లీక్ చేశారు
- వారెవరో చిట్టా మొత్తం ఉంది
- ఈసారి అలా చేయొద్దని రిక్వెస్ట్ చేస్తున్నా
- లేదంటే ఎవరినీ వదిలిపెట్టను
- ఈ ఎన్నికలు నాకు చాలా ముఖ్యం
- గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సొంత పార్టీ నేతలకు వార్నింగ్ ఇచ్చారు. ప్రచారంలో భాగంగా ఓ సభలో ఆయన స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. సొంత పార్టీ నుంచి తన ప్రత్యర్థులతో ఎవరెవరు టచ్ లో ఉన్నారో తనకు తెలుసని ఆయన చెప్పారు. గత ఎన్నికల్లో తన వ్యూహాలను ప్రత్యర్థి పార్టీలకు లీక్ చేసిన వారి చిట్టాను ప్రేమ్ సింగ్ రాథోడ్ తనకు ఇచ్చారని ఆయన బాంబు పేల్చారు. తన వ్యూహాలు ఇతరులకు వెళ్లినట్లే ఇతరుల వ్యూహాలు కూడా తనకు చేరాయని వెల్లడించారు. తన వ్యూహాలను లీక్ చేసిన వారి జాబితా చూసి తనకు చాలా బాధ అనిపించిందని ఆయన పేర్కొన్నారు. ఈసారి ఎన్నికల్లో అలా జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకున్నానని రాజాసింగ్ స్పష్టంచేశారు. ఈ ఎన్నికలు తనకు చాలా ముఖ్యమని, తన భవిష్యత్ కు కీలకమైనవిగా ఆయన పేర్కొన్నారు. ఈసారి ఎవరైనా తనను మోసం చేయాలని చూస్తే.. వారిని వేలాడదీస్తానని, అంతు చూస్తానని హెచ్చరించారు. తాను చావుకు భయపడబోనని, అలాగే చంపేందుకు కూడా వెనుకాడబోనని పేర్కొన్నారు. ప్రత్యర్థులను వదలని తాను.., తన అనుకున్న వాళ్లే తనను మోసం చేస్తే ఎలా వదిలేస్తానని పేర్కొన్నారు. కాబట్టి.. ఎవరూ అలాంటి చర్యలకు పాల్పడవద్దని చేతులు జోడించి కోరుకుంటున్నానని రాజాసింగ్ చెప్పారు.

**విక్రమ్ గౌడ్ ఇంటికి రాజాసింగ్**

గోషామహల్ టికెట్ ఆశించిన విక్రమ్ గౌడ్, అదే స్థానానికి బీజేపీ ప్రకటించిన అభ్యర్థి రాజాసింగ్ ఇద్దరూ కలుసుకున్నారు. విక్రమ్ గౌడ్ ఇంటికి గురువారం గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వచ్చారు. మొన్నటి వరకు టికెట్ కోసం ఎవరికి వారు ప్రతయ్నాలు చేసినా చివరకు కలుసుకోవడంతో సమస్యకు ఒక పరిష్కారం దొరికినట్లయింది. కాగా తనకు ఈ ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని విక్రమ్ గౌడ్ ను రాజసింగ్ కోరారు. ఇరువురు నేతలు 45 నిమిషాల పాటు చర్చలు జరిపారు. కాగా రాజాసింగ్ గెలుపు కోసం కృషి చేస్తానని విక్రమ్ గౌడ్ హామీ ఇచ్చారు.



# కాంగ్రెస్ నుంచి 230 మంది సీఎంలయ్యారు

- అందులో 210 మంది బీసీయేతరులే
- దళితబంధు పేరిట బీఆర్ఎస్ మోసం చేసింది
- బీజేపీ జాతీయ నేత గురు ప్రకాశ్ పాశ్వాన్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** కాంగ్రెస్ పార్టీ ఉన్నత వర్గాలకు చెందిన వారినే ముఖ్యమంత్రులను చేసిందని, ఆ పార్టీ నుంచి 230 మంది సీఎంలు అయితే అందులో 210 మంది బీసీయేతరులే ఉన్నారని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గురు ప్రకాశ్ పాశ్వాన్ వ్యాఖ్యానించారు. సోమాజిగూడ మీడియా సెంటర్ లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 5 రాష్ట్రాల ఎన్నికల్లో జరుగుతున్న ఎన్నికలు ఒక సెమీ ఫైనల్ అని ఆయన పేర్కొన్నారు. భారత రాజకీయ చరిత్రలో దళితుడైన బంగారు లక్ష్మణ్ ను జాతీయ అధ్యక్షుడిని చేసింది బీజేపీయేనని చెప్పారు. దళిత రాష్ట్రపతి, దళితులను రాజ్యసభకు నామినేట్ చేశారని తెలిపారు. కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ దళిత, బీసీ, గిరిజన, మహిళా వ్యతిరేక పార్టీలని ఆయన విమర్శలు చేశారు. ఉత్తరప్రదేశ్ మంత్రివర్గంలో దళిత మహిళలకు ముగ్గురికి మంత్రులుగా అవకాశం కల్పించామని ఆయన స్పష్టంచేశారు. మాదిగ సమాజాన్ని దశాబ్దాలుగా అన్ని అంశాల్లో మోసం చేశారని పాశ్వాన్ మండిపడ్డారు. మాదిగ సమాజానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎన్ని టికెట్లు కేటాయించాయని ప్రశ్నించారు. ఎస్సీలకు బీజేపీ 21 సీట్లు ఇచ్చిందని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ చెప్పిన దళిత సీఎం హామీ ఏమైందని ఆయన నిలదీశారు. కేసీఆర్ మంత్రివర్గంలో ఒక్క మాదిగ మంత్రి లేరని ధ్వజమెత్తారు. దళితబంధు పేరుతో బీఆర్ఎస్ సర్కార్ దళితులను మోసం చేసిందని పాశ్వాన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇది కమీషన్ సర్కార్ అని, దళితబంధులో సైతం కమీషన్ తీసుకున్నారని గురుప్రకాష్ పాశ్వాన్ విమర్శలు చేశారు.







# కాంగ్రెస్ సునామీలో కారు గల్లంతే..

- ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీగౌడ్
- బీఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసినా గెలుపు నాదేనని ధీమా

**ఎల్బీనగర్, విశాల భారతి:** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సునామీలో 'కారు' పార్టీ కొట్టుకుపోవడం గ్యారంటీ అని పీసీసీ ఎలక్షన్‌క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, ఎల్బీనగర్‌కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్‌హెచ్చరించారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలోని ఆయా డివిజన్లలో నిర్వహించిన కార్యకర్తలు, కులసంఘాల ఆత్మీయ సమ్మేళనాలకు ఆయన హాజరయ్యారు. ముందుగా మన్సూరాబాద్‌డివిజన్‌లో నిర్వహించిన గౌడ ఆత్మీయ సమ్మేళనానికి మధుయాష్కీగౌడ్‌హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంగళవారం రాత్రి తనపై జరిగిన దాడిని రాష్ట్రమంతా చూసిందని, మధుయాష్కీని దెబ్బతీయలేరన్నారు. సామాజిక స్పృహ ఉన్న వ్యక్తిగా తన గొంతుక అసెంబ్లీలో వినిపించాల్సిన అవసరం ఉందన్నారు. 'ఎన్నో కుట్రలు, ఎందరో గూఢాచారులు నా చుట్టూ తిరుగుతున్నా, నీతి నిజాయితీ గల వ్యక్తిని, ధర్మం నావైపు ఉన్నది. ప్రకృతి నాకు సహకరిస్తది, అంతకు మించి నాకు తోడుగా మీరంతా ఉన్నారనే కొండంత ధైర్యం ఉన్నది' అని మధుయాష్కీ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వజీర్ ప్రకాశ్‌గౌడ్, డివిజన్ ప్రెసిడెంట్ బుడ్డ సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, కృపాకర్ రెడ్డి పాల్గొన్నారు.

**బీఎన్ రెడ్డి నగర్ లో ఆత్మీయ సమ్మేళనం**

అనంతరం బీఎన్‌రెడ్డి నగర్‌లో 'అవినీతి లేని ఎల్బీనగర్ కు బాటలేద్దాం'అంటూ ఆత్మీయులు పలువురు లాయర్లు, రిటైర్డ్ జడ్జిలు నిర్వహించిన కార్యక్రమానికి మధుయాష్కీగౌడ్‌హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో మధుయాష్కీకి పెరుగుతున్న ఆదరణను చూసి బీఆర్ఎస్‌నాయకులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మధు యాష్కీ గౌడ్ పై జరిగిన అక్రమ సోదాల దాడిని ఖండిస్తున్నామని, తామంతా మీకు న్యాయపరంగా తోడుగా ఉంటామని మధుయాష్కీకి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ 'నేను కూడా ఒక న్యాయవాదిని, ఈ గులాబీగాల్లకు, గుండా గాల్లకు భయపడే వ్యక్తిని కాదు' అని అన్నారు. నన్ను గుండెల్లో పెట్టుకున్న నా ఎల్బీనగర్ గడ్డ ప్రజల మద్దతు నా వైపు ఉందని ఎవరెన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాద్రి, అడ్వకేట్ కరణ్, వెంకటేష్ యాదవ్, సుధాకర్ గౌడ్, నిరంజన్, రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**'ఎల్బీనగర్‌లో నా మానిఫెస్టో- పీపుల్స్ మేనిఫెస్టో' -**

శ్రీసాయినగర్ సీనియర్ సిటిజన్ ఫోరం సేవా కేంద్రంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రెసిడెంట్ పి.దయానంద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి మధుయాష్కీగౌడ్‌హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సమస్యలే 'నా మానిఫెస్టో, పీపుల్స్ మేనిఫెస్టో' అన్నారు. సీనియర్ కాంగ్రెస్ లీడర్ రామచంద్ర రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ మంజుల రెడ్డి, శైలజా రెడ్డి, ఎం.శ్రీనివాసా చారి, డాక్టర్ జేవీఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



**మాజీ హోంమంత్రి దేవేందర్‌గౌడ్‌తో భేటీ..**

కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నేత, ఎల్బీనగర్‌కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మధుయాష్కీగౌడ్‌గురువారం మాజీ హోంశాఖా మంత్రి దేవేందర్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తుక్కుగూడ లోని ఆయన నివాసంలో దేవేందర్ గౌడ్ ను కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గ పరిస్థితులపై దేవేందర్ గౌడ్ ఆరా తీశారు.

**టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ గా వజీర్ ప్రకాశ్ గౌడ్**

టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ ప్రచార కమిటీ కో కన్వీనర్ గా మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వజీర్ ప్రకాశ్ గౌడ్ ను నియమించారు. ఈ సందర్భంగా హయత్ నగర్ లో గురువారం వజీర్ ప్రకాశ్‌గౌడ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, భూపతి రెడ్డి నర్సింహారెడ్డి, శ్రీనివాస్, చరణ్ కౌశిక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ వి సిగ్గు దప్పిన మాటలు..

- గడ్డం ప్రసాద్ పై కేటీఆర్ వ్యాఖ్యలు ఖండిస్తున్నాం
- పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి

**వికారాబాద్, విశాల భారతి:** మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ పై వికారాబాద్ లో మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి ఖండించారు. మంత్రి కేటీఆర్ హోదా మరిచి సిగ్గు దప్పి మాట్లాడుతున్నావని, వికారాబాద్ లో ప్రసాద్ కుమార్ గెలుపు ఖాయమైందనే, నీతిలేని, దిక్కుమాలిన మాటలు మాట్లాడుతున్నావని ఫైర్‌అయ్యారు. ప్రసాద్ కుమార్ మంత్రిగా ఉన్నప్పుడు సిరిసిల్ల అభివృద్ధి కోసం ఎన్నోసార్లు వచ్చి ఫండ్స్‌తీసుకుపోయిన నీవు ఈ రోజు ఇలా మాట్లాడటం తగదని హెచ్చరించారు. ఉద్యోగ నియామకాల గురించి మాట్లాడని కేటీఆర్, వికారాబాద్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రోడ్లు, బ్రిడ్జిలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ భాస్కర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుజయ్య గౌడ్, బాబా ఖాన్, యూనిస్, లింగంపల్లి అశోక్, ముజఫర్, నెల్లి అశోక్, ఉప సర్పంచ్ లింగంపల్లి రాజు, అవినాష్, కమ్మరి రవీందర్, మోసిన్, కార్తిక్ రెడ్డి, బారా లక్ష్మయ్య, బంగ్లా రామ్ గౌడ్ పాల్గొన్నారు.



# క్లీన్ ఇమేజ్‘ ఉన్న ‘కోమటిరెడ్డి’ కావాలా.. కమీషన్ల ‘కూసుకుంట్ల’ కావాలా..?



- మునుగోడు ప్రజలు ఆలోచించి ఓటెయ్యాలి
- నా రాజీనామాతోనే మునుగోడుకు నిధులు
- కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**మునుగోడు, విశాల భారతి:** క్లీన్ ఇమేజ్ 'కోమటిరెడ్డి' కావాలా.. కమీషన్ల 'కూసుకుంట్ల' కావాల్నో.. మునుగోడు ప్రజలు ఆలోచించుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత, మునుగోడు నియోజకవర్గ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా చండూరు మండలం బంగారి గడ్డ, తుమ్మలపల్లి, గొల్లగూడెం, దోనిపాముల, జోగుగూడెం, ఇడికుడ తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు మంగళ హారతులు ఇచ్చి కోలాటాలు నృత్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నా తుది శ్వాస వరకు మునుగోడు ప్రజలతోనే ఉంటానని, నా పదవి పోయినా మీ కోసం పోరాటం చేస్తానని రాజగోపాల్‌రెడ్డి ప్రకటించారు.

ఎంపీగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా పనిచేసినా.. తనపై ఒక్క అవినీతి మచ్చ ఉందా? చెప్పాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్‌ప్రభుత్వం ఐదేండ్ల గడువులో కూడా లక్ష రూపాయల రుణాన్ని రుణమాఫీ చేయలేదు... కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ. 2 లక్షలు ఏకకాలంలో మాఫీ చేస్తుందన్నారు. దివంగత పాల్వాయి గోవర్ధన్ రెడ్డి కల్మషం లేని మనిషి అని, 50 ఏండ్ల రాజకీయ జీవితంలో అవినీతి మచ్చలేని నాయకుడు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి అని రాజగోపాల్‌రెడ్డి గుర్తు చేశారు.

**జోగుగూడెంలో అరుణాచల్‌ప్రదేశ్ మాజీ సీఎం ప్రచారం**

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా మునుగోడు ఎన్నికల ప్రచారంలో అరుణాచల్ ప్రదేశ్ మాజీ సీఎం నభమ్ తూకి హాజరయ్యారు. నభమ్‌తూకికి రాజగోపాల్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. ఆయనను మునుగోడు ప్రజలకు పరిచయం చేశారు. అనంతరం ఎన్నికల ప్రచార సరళి కి సంబంధించిన అన్ని విషయాలు నభమ్‌తూకితో చర్చించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, సీపీఐ మాజీ జడ్పీటీసీ మాదగోని విజయ లక్ష్మి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, బంగారిగడ్డ ఎంపీటీసీ పల్లె వెంకన్న, చండూర్‌మండల సీపీఐ కార్యదర్శి సతీష్, పాల్గొన్నారు.

# సింగరేణితో పెన వేసుకున్న పేగుభందం

**కార్మికులపై వివేక్ దొంగ ప్రేమ**



**మందమర్రి టౌన్, విశాల భారతి:**సింగరేణితో మనది పెన వేసుకున్న పేగు బంధమని బీఆర్ఎస్ చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ అన్నారు. గురువారం మందమర్రి ఏరియాలోని కేకే5 గని పై గేట్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అనుబంధ సంస్థ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంలో చేరిన వివిధ సంఘాలకు చెందిన కార్మికులకు సుమన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెంట నడిచిన సింగరేణి కార్మికులందరికి తెలంగాణ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, తెలంగాణ తొలి అసెంబ్లీ సమావేశాల్లో కార్మికులకు ఆదాయపు మినహాయించాలని తెలంగాణ ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి పంపినప్పటికి కేంద్రం పెడచెవిన పెట్టిందని అన్నారు. సింగరేణి క్వార్టర్లను కార్మికులకు, రిటైర్డ్ కార్మికులకు ఇస్తామని, 32% లాభాలను, స్పెషల్ ఇంక్రిమెంట్లను, సుమారు 17వేల డిపెండెంట్ ఉద్యోగాలను కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చామని తెలిపారు. మందమర్రిడివిజన్ పరిధిలోని కేకే6, శ్రావణపల్లి ఓసి లను వేలానికి పెడితే ఆనాడు బీజేపీలో ఉండి కూడా ఒక్కనాడు వివేక్ పోరాటం చేయలేదని, ఈ రెండు మైన్స్ ని వేలానికి వేసి తన కంపెనీకి అప్పజెప్పాలని కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కెంగర్ల మల్లయ్య, జే రవీందర్, మేడిపల్లి సంపత్, ఓ రాజ శేఖర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ అభ్యర్థిని ఇంటికి పంపిద్దాం

**శాలిగౌరారం,విశాలభారతి:** శాలిగౌరారం మండల పరిధిలోని ఉప్పలంచ, రామంజపురం, మనిమద్దె ,ఎన్జీ కొత్త పల్లి, బైరోని బండ ,తక్కెళ్ల పాడు, జాలోనిగూడెం,తిరుమలయిని గూడెం,శాలిగౌరారం లో గురువారం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలు తమ ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలు టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం లో రెండు పర్యాయాలుగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమీ లేదని, ఇసుక అక్రమ రవాణా తో పాటు ప్రశ్నించిన వారిపై దాడులు చేయించడం అక్రమ కేసులు పెట్టించడంలో బిఆర్ఎస్ అభ్యర్థి ముందంజలో ఉన్నారని శాలిగౌరారం మండలాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలు అర్హులైన పేదలందరికీ అందిస్తామన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు స్థానికుడైన మందుల సామెల్ ను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. మండల పరిధిలోని ఉప్పలంచ గ్రామ సర్పంచ్ బండారు మల్లయ్య ,సురేష్ రెడ్డి తో పాటు ఉప్పలంచ,మనిమద్దె ,పెర్కకొండరాం, ఊట్కూరు, తక్కెళ్ళ పాడు, జాలోనిగూడెం ,తిరుమలయిని గూడెం పలు గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఎన్నికల చైర్మన్ అన్నెబొయిన సుధాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమరం రెడ్డి, వల్లాల సర్పంచ్ ఇంతియాజ్, గోదల నరేందర్ రెడ్డి, మారం వేణుగోపాల్ రెడ్డి, కొమరయ్య,వేముల గోపీనాథ్ ,వడ్లకొండ పరమేష్, నరేష్, సతీష్, రమేష్, వెంకటయ్య ,అంజయ్య, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాజగోపాల్‌రెడ్డి మునుగోడుకు పట్టిన శని

- ఎంపీగా, ఎమ్మెల్యేగా ఈ ప్రాంతానికి ఏం చేసినవ్?
- అందుకే ఉప ఎన్నికల్లో తన్ని తరిమినా మళ్లీ వచ్చినవ్
- బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఫైర్

**మునుగోడు, విశాల భారతి:** కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని మునుగోడు ప్రజలు తన్ని తరిమేసినా.. మళ్లీ వచ్చిండని బీఆర్ఎస్‌నేత, మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మునుగోడు పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజగోపాల్ రెడ్డి ప్రచారంలో తన రాజీనామాతోనే మునుగోడు అభివృద్ధి చెందిందని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఆయన రాజీనామాతో ఈ ప్రాంతానికి పట్టిన శని వదిలిందని ఎద్దేవా చేశారు. ఆయన గతంలో ఎంపీగా, ఎమ్మెల్యేగా ఈ మునుగోడు ప్రాంతానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్‌చేశారు. ఆయన ప్రచారంలో అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, భాష మార్చుకోవాలని కూసుకుంట్ల హితవు పలికారు. లేకపోతే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. వినూత్నంగా ప్రచారంలో దూసుకుపోతున్న కేపీఆర్‌ఛాయ్ పెట్టి.. ఇస్త్రీ చేస్తూ.. కేపీఆర్‌ప్రచారంలో దూసుకుపోతున్నారు. మునుగోడు పట్టణ కేంద్రంలో గురువారం ప్రభాకర్ రెడ్డి వినూత్నంగా ప్రచారం చేశారు. గడపగడపకూ తిరుగుతూ పార్టీ మేనిఫెస్టోను వివరిస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక చౌరస్తాలోని ఓ షాపులో ఇస్త్రీ చేస్తూ.. టీ స్టాల్‌లో ఛాయ్ చేసి అమ్ముతూ ఓట్లను అభ్యర్థించారు. మునుగోడు పట్టణంలోని ఎస్సీ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



# హుజూర్ నగర్ లో గెలిచేది పిల్లుట్ల రఘు నే

- రఘు గెలుపు కోసం ఎఐఎఫ్ బి పార్టీలో చేరికలు
- రఘు సింహం గుర్తుదే గెలుపు - యువకులు

**హుజూర్ నగర్ , విశాల భారతి :**హుజూర్ నగర్ నియోజకర్గంలో పిల్లుట్ల రఘు దే గెలుపు అని బిజెపి పార్టీకి చెందిన నాయకులు ఎఐఎఫ్ బి పార్టీ లో చేరినసందర్భంగా అన్నారు. బిజెపి పార్టీకి చెందిన 30 మంది నాయకులు లక్ష్మణ్, ఉపేందర్, సోమరాజు, బందరి శివ, సాయి, నాగరాజు, కృష్ణ ,విజయ్, కుమారి, సైదులు, మురళి, విజయ్, తదితరులు రఘు అన్న ఆధ్వర్యంలో ఎఐఎఫ్ బి సింహం గుర్తు పార్టీలో చేరారు. రఘు చేసే సేవ కార్యక్రమాలకు బానిసలై అభిమానులుగా మారి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కాకునూరి శివారెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి అలుపెరుగని ప్రజాసేవ లక్ష్యంగా పనిచేస్తున్న రఘన్నకు తోడుగా తాము నిద్రహారాలు మని పని చేస్తున్నామని, సింహం గుర్తు రఘున్న కోసం ప్రజల గుంపును తయారుచేసి ఆర్మీ సైన్యంలా పనిచేసి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలపై యుద్ధం చేసి సింహం గుర్తుతో రఘు అన్నను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ఏదేమైనా ప్రజల కోసం ఎన్నో గొప్ప పనులు చేశారని, ఊరి కోసం పట్టణంలోని అనేక పనులను అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారని, అవినీతి అక్రమాలు, భూకబ్జాలు రౌడీయిజం గుండాయిజం కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల నైజ. రఘు చేసిన సేవా కార్యక్రమాల్లో కొంచమైనా అధికారంలో ఉన్న వారు చేస్తే నియోజవర్గం ఎప్పుడో అభివృద్ధి చెందేదని అన్నారు. ప్రధాన రోడ్లను, ప్రజలకు నీటి వసతిని తీర్చలేని నాయకులును మళ్లీ ఓటుతో గెలిపిస్తే ప్రజలను మళ్లీ మోసం చేసి సంపాదన ధ్యేయంగా పనిచేస్తారు. ప్రజలు ఇకనైనా ఆలోచించి మంచివైపు నిలబడి , మంచి మనసున్న పిల్లుట్ల రఘు సింహం గుర్తు పై ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని అన్నారు. ప్రజల కోసం ప్రజల పక్షాన నిలబడే పిల్లుట్ల రఘు ఓడిపోతే ప్రజలు మనం కూడా ఓడిపోయినట్లే అని రఘు గెలుపుతో నియోజకవర్గంలో చరిత్ర సృష్టించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఐఎఫ్ బి పార్టీ కార్యకర్తలు, రఘు అభిమానులు, ఓజో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 12 సార్లు ఎన్నికల్లో గెలిపించినా జహీరాబాద్‌కు కాంగ్రెస్ చేసిందేంది

మంత్రి హరీశ్ 12 సార్లు ఎన్నికల్లో గెలిపించినా జహీరాబాద్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిందేమీ లేదని మంత్రి హరీశ్‌రావు దుయ్యబట్టారు. జహీరాబాద్‌లో జరిగిన భారాస ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి హరీశ్ మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల వేళ కర్ణాటకలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ఎందుకు నెరవేర్చలేదు? అని ప్రశ్నించారు. కర్ణాటకలో అమలు చేయలేని హామీలను తెలంగాణలో నెరవేరుస్తారా? అని ఎద్దేవా చేశారు. కర్ణాటకలో 5 గంటల కరెంట్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని.. ప్రస్తుతం అక్కడ రైతులకు 2 గంటల కరెంట్ కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. భారాస మళ్లీ అధికారంలోకి వస్తే రైతుబంధు కింద ఎకరాకు రూ.16వేలు ఇస్తామన్నారు. జనవరి నుంచి అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వడమే కాకుండా ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.15 లక్షలకు పెంచబోతున్నామని మంత్రి హరీశ్ హామీ ఇచ్చారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అరెస్ట్ చేయొద్దు

**హైకోర్టు ఆదేశాలు జారీ**

**హైదరాబాద్ విశాల భారతి: ,**

రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) తెలంగాణ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ను అరెస్టు చేయవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కాగజ్‌నగర్ పీఎస్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై కేసు నమోదైన విషయం తెలిసిందే. కొంత మంది బీఆర్ఎస్ అభ్యర్థులపై దాడి చేశారని ఆయనపై కేసు నమోదైంది. ఈ కేసు విషయంలో అతనిపై చర్యలు తీసుకోవద్దని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ క్వాష్ పిటిషన్ వేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ప్రవీణ్ కుమార్ను అరెస్టు చేయవద్దని ఆదేశించింది. కాగా, సిర్పూర్ కాగజ్నగర్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఎస్పీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది

- కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యం
- అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం



**కోదాడవిశాల భారతి:** రాష్ట్రంలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి వస్తుందని నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం తమ్మరలోని సీతారామ ఫంక్షన్ హాల్ లో తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్ ను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో రెండు లక్షల పైగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను తప్పక అమలు చేస్తామన్నారు. కోదాడ, హుజూర్నగర్ రెండు నియోజకవర్గాల్లో తెదేపాఞ శ్రేణులు అండగా నిలిచి ఆశీర్వదించాలన్నారు. స్థానిక సంస్థల్లో తెదేపా నాయకులకు తగిన గుర్తింపు ఇవ్వడంతో పాటు తెదేపా కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటామన్నారు. టిఆర్ఎస్ నాయకులు పనికట్టుకొని కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఇలాంటి మాటలు ఎవరు నమ్మొద్దని అన్నారు. కోదాడలో బిఆర్ఎస్ పార్టీ అరాచకాలు, ఇసుక మాఫియా, మట్టి మాఫియా, మద్యం మాఫియా కమిషన్లతో అక్రమాలకు పాల్పడుతున్నారని ఇలాంటి నాయకులను నియోజకవర్గం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి రెడ్డి, తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు, మాజీ రాష్ట్ర కార్యదర్శి నంబూరి సూర్యం, గుల్లపల్లి సురేష్, బయ్య నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తవరపు పాండు రంగారావు, ఎర్నేని వెంకటరత్నం బాబు, తొండాపు సతీష్, ఈదుల కృష్ణయ్య, ఉప్పుగండ్ల సరోజ, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చావా శివరామకృష్ణ

**తిరుమలాయపాలెం విశాల భారతి:** తిరుమలాయపాలెం మండలంలో పలు గ్రామాల్లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ. శివ కృష్ణ, మాట్లాడుతూ. పాలేరులో బిఆర్ఎస్ పార్టీ మాటలే గాని ఏ ఒక్క పని చేసిన తాగాలు లేవని ఎస్సీలకు దళిత బంధాలు ఇస్తానని అర్హులైన వారికి మూడెకరాల భూములు ఇస్తామని మోసం చేశారని ఇక డబల్ బెడ్ రూమ్ ల ఊసే లేదని అన్నారు కెసిఆర్ చెప్పే మాయమాటలు నమ్మకుండా. ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హస్తం గుర్తుకే ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ముందుగా ఎన్నికల ప్రచారం తిరువలయపాలెం మొదలై బచ్చోడు,బచొడు తండ, కిరియ తండా, రాజారం, పైనపల్లి, సోలిపురం, సుధవాగు తండా, ఎ నుకుంటాగుంట తండ, , కాకరవాయి,మీదగా సాగి జుపెడ, లో ప్రచారం ముగిసింది.



## ఇంటింటి ప్రచారం నిర్వహించిన

- సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి

**రామన్నపేట విశాల భారతి:** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో నకిరేకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య విజయాన్ని ఆకాంక్షిస్తూ గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వెల్లంకి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు. ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గత ఐదు సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి పనులు ఆయన విజయానికి సోపానాలు అవుతాయని తెలియజేశారు. గ్రామంలో అత్యధిక మెజార్టీ సాధించి తీరుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి పిట్ట మహేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షురాలు గంజి బాలమని,నకరికంటి అశోక్ ఎడ్ల నరేందర్ రెడ్డి,కర్రె రమేష్, పర్ని మాధవరెడ్డి, రవ్వ ఇస్తారి, ఈసం ప్రభాకర్ రెడ్డి,తలారి నరసింహ, తలారి స్వామి,జినుక శేఖర్,కర్రె రాజు,గుని దినేష్,ఎడ్ల రామచంద్రారెడ్డి,గూని ఎల్ల స్వామి,గూని మహేష్ పోచబోయిన జంగయ్య, మండల నరసింహ మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది

ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**సూర్యాపేట విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు ఎలగబోయిన మధు ఆధ్వర్యంలో సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామం నుంచి 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా సర్వోత్తం రెడ్డి మాట్లాడుతూ టేకుమట్ల గ్రామం నుంచి 30 కుటుంబాలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న అభిమానంతో చేరడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఎన్నికలలో అధికార పార్టీ బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అందరం కలిసికట్టుగా పనిచేసుకొని పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, ఇదంతా కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన సంక్షేమ పథకాలే నిదర్శనమని తెలిపారు. అనంతరం పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పసుపుల మల్లయ్య, ఎలుగూరి వీరయ్య గౌడ్,శేఖర్, చిన్న మల్లయ్య, హుస్సేన్, సత్యం, బాలరాజు, నగేష్, శ్రీను, పాపయ్య, సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఈవో కి వినతి పత్రం అందజేత

- రోడ్డును శుభ్రం చేసుకున్న కాలనీవాసులు
- సిసి రోడ్డు నిర్మించాలని కాలనీవాసులు డిమాండ్.
- వినతిపత్రం అందజేస్తున్న ఎంపీటీసీ చేగొండి శ్రీనివాసరావు



**భద్రాచలం విశాల భారతి:** స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఈవో శ్రీనివాసరావు కి ఎంపీటీసీ చేగొండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా చేగొండి శ్రీనివాసరావు మాట్లాడుతూ భగవందాస్ కాలనీ వడ్డెర బజార్ రెండవ లైన్ అయినా మార్కెట్ వెళ్లే దారిలో నడవడానికి ఇబ్బందిగా ఉందని దారిలో నీళ్లు గుంటలుగా ఉండటం వలన నడిచేందుకు బురద మయంగా ఉంటుందని ఇక్కడ ప్రజలు నడిచేందుకు ఆ రహదారి వృద్ధతో తుప్పలతో నడిచేందుకు వీలుగా లేదని ఆయన అన్నారు అనేక ఎండ్ల నుంచి ఇలాగే ఉంటుందని అనేకమార్లు అధికారులకు విన్నవించిన ఉపయోగం లేకుండా పోయిందని ఎవరూ స్పందించట్లేదని ఆయన ఆవేదన చెందారు వడ్డెర బజారు రెండో లైన్లో వీధి దీపాలు కూడా లేవని వాటిని తక్షణమే ఏర్పాటు చేయాలని గతంలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే కూడా ఈ విషయంలో పట్టించుకోక పోవడం బాధాకరమని ఆయన అన్నారు అధికారులైన తక్షణమే స్పందించి వడ్డెర బజార్ రెండో లైన్లో వీధి దీపాలు అట్లాగే మార్కెట్ కి వెళ్లే దారిలో రహదారిని సిసి రోడ్డుతో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు సమస్యలతో కూడిన వినతి పత్రం ఈవో కి సమర్పించారు స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాకా సుజాత లక్ష్మి కళావతి. హేర కుమార్ కల్కి వెంకన్న ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటి ప్రచారం నిర్వహించిన సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి

**రామన్నపేట విశాల భారతి:** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో నకిరేకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య విజయాన్ని ఆకాంక్షిస్తూ గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వెల్లంకి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు. ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గత ఐదు సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి పనులు ఆయన విజయానికి సోపానాలు అవుతాయని తెలియజేశారు. గ్రామంలో అత్యధిక మెజార్టీ సాధించి తీరుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి పిట్ట మహేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షురాలు గంజి బాలమని,నకరికంటి అశోక్ ఎడ్ల నరేందర్ రెడ్డి,కర్రె రమేష్, పర్ని మాధవరెడ్డి, రవ్వ ఇస్తారి, ఈసం ప్రభాకర్ రెడ్డి,తలారి నరసింహ, తలారి స్వామి,జినుక శేఖర్,కర్రె రాజు,గుని దినేష్,ఎడ్ల రామచంద్రారెడ్డి,గూని ఎల్ల స్వామి,గూని మహేష్ పోచబోయిన జంగయ్య, మండల నరసింహ మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



## పాత్రికేయులను సన్మానించిన గ్రామ సర్పంచ్

గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్

**నడిగూడెం విశాలభారతి:** జాతీయ పాత్రికేయుల దినోత్సవ సందర్భంగా గురువారం రోజున మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్ మండల విలేకరులను సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ అనునిత్యం ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి తమ కలం ద్వారా సమాచారం ఇస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి పాత్రికేయులు ఎనలేని కృషి చేస్తున్నారని పాత్రికేయుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్న శీను షకీర్ అబ్బురాములు లింగయ్య వెంకటేశ్వర్లు బుచ్చయ్య సైదులు రఫీ లక్ష్మణు చారి నాయకులు గుజ్జ అంజి తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు ఎన్నికల నిర్వహణపై అవగాహన

**పినపాక విశాల భారతి :** విద్యార్థులకు ఎన్నికల నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని గురువారంపినపాక జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఎంపీడీవో చంద్రశేఖర్, తాసిల్దారు వీరభద్ర ప్రసాద్ ఆధ్వర్యంలోమాక్ పోలింగ్ (మాదిరి ఎన్నికలు) నిర్వహించారు. ప్రిన్సిపల్ శేషుబాబు అధ్యక్షతన ఈ మాదిరి ఎన్నిక నిర్వహించగా నలుగురు విద్యార్థులు ఎమ్మెల్యే గా పోటీ చేశారు. మిగిలిన విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓట్ల లెక్కింపు అనంతరం అత్యధిక ఓట్లు సాధించిన విద్యార్థిని ఎమ్మెల్యేగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ మాదిరి ఎన్నికల నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఎన్నికలపై పూర్తిస్థాయిలో అవగాహన కలుగుతుందని తెలియజేశారు. అనంతరం విద్యార్థులచే ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాన్ని స్లీప్2023 ఆధ్వర్యంలో నిర్వహించినట్లుగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## వ్యాపారాల కోసం రాజకీయాలను వాడుకునే నాయకులు కావాల

ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**మోతె విశాల భారతి:** వ్యాపారాల కోసం వచ్చే నాయకులు కావాల నిరంతరం ప్రజల కోసం పనిచేసే నాయకులు కావాల అని కోదాడ ఎమ్మెల్యే బోళ్ళం మల్లయ్య యాదవ్ బి అర్ యస్ కోదాడ నియోజకవర్గ ఇంచార్జి కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి లు అన్నారు గురువారం మండల పరిధిలోని బొడ బండ్ల గూడెం అన్నారి గూడెం ఉర్లు గొండ రాం దాసు తండా కర్కాయల గూడెం విభాల్లపురం మామిళ్ళ గూడెం కొత్త గూడెం తుమ్మల పల్లి హుస్సేనాబాద్ మోతె గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బి అర్ యస్ హాయం లో కోదాడ నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి జరిగిందని అన్నారు ప్రతి గ్రామానికి సురక్షితమైన తాగు నీటిని అందించి గత పాలనలో పడిన తిప్పలన్నింటిని తొలగించిన ఘనత ముఖ్య మంత్రి కె సి ఆర్ కె దక్కిందని రైతులకు పెట్టుబడి సాయం మద్దతు ధర సకాలంలో ఎరువులు విత్తనాలుఅందించడంతో పాటు ఇరవై నాలుగు గంటలు కరెంట్ ఇవటం జరుగుతుందని రైతులు వ్యవసాయం దండుగ అన్న వారి నోళ్ళు మూపించి పండుగ లా వ్యవసాయం చేయడం తెలంగాణ రాష్ట్రం లో గొప్ప మార్పుకు నిదర్శనం మని తెలిపారు పని చేసే ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు ఈ నెల 30 వ తేదీన జరిగే ఎన్నికల్లో బి అర్ యస్ పార్టీ కారు గుర్తుకు అధికంగా ఓట్లు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమం లో బి అర్ యస్ మండల అధ్యక్షలు శీలం సైదులు అరె లింగా రెడ్డి యం పి టి సి లు పగడాల విద్యా వతి వెంకట్ రెడ్డి కంపాటి వెంకన్న నూకల యుగేందర్ రెడ్డి జిల్ల పల్లి ముత్తయ్య ఇండ్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.




## అశ్వాపురం పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్

మార్చ్ లో పాల్గొన్న మణుగూరు సబ్ డివిజన్ పోలీసులు

**అశ్వాపురం విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం సిఐ రవీందర్ ఆధ్వర్యంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ముందస్తుగా మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల ప్రజలకు మేమున్నామంటూ భరోసా కల్పిస్తూ జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో గురు వారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు ఈ నెల 30 న జరగనున్న ఎన్నికల్లో ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లొంగవద్దని రాజ్యాంగం కల్పించిన ఓటు ద్వారా నాయకులను ఎన్నుకోవాలని శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు, రాజకీయ నాయకులు సహకరించాలని పోలీసులు తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో మణుగూరు సబ్ డివిజన్ పోలీస్ అధికారులు , టి ఎస్ ఎస్ పి పోలీస్ సిబ్బంది, సీఐఎస్ఎఫ్ బెటాలియన్ సిబ్బంది , ఏడూళ్ల బయ్యారం సి.ఐ శివప్రసాద్ లు కలిసి మొండికుంట గ్రామం మీదుగా మల్లెలమడుగు రామచంద్రపురం నెల్లిపాక బంజర మీదుగా ఆనంద పురం వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎస్సై సురేష్, కరకగూడెం ఎస్ఐ రాజారాం, ఏడూళ్ల బయ్యారం ఎస్సై సురేష్,ఏ ఎస్ ఐ రాంకీ యాదవ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మునగాలలో కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం

**మునగాల విశాలభారతి:** మునగాల మండల కేంద్రం స్థానిక నాగార్జునసాగర్ ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్ సమీపంలో ఉన్న శ్రీ హరి హరసుత అయ్యప్ప దేవాలయంలో దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ అన్నదానం కార్యక్రమం గురువారం 10 రోజు కొనసాగింది.అన్నదాన వితరణ కార్యక్రమానికి దాతల శ్రీ లక్ష్మి వే బ్రిడ్జి మునగాల,అయ్యప్ప దేవాలయ పూజారి నారపనేని రామారావు, లింగరాజు దంపతులు సహకరించినట్లు, ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం ప్రారంభమవుతుందని ఈ అవకాశాన్ని అయ్యప్ప మాలాధారణ చేసిన భక్తులు సద్వినియోగం చేసుకోవాలని దేవాలయ చైర్మన్ గురుస్వామి తడకమళ్ళ శ్రీనివాసాచారి అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసచారి మాట్లాడుతూ.. దేవాలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నవంబర్ 7 సోమవారం నుంచి ప్రారంభమై డిసెంబర్ 17 (41 రోజులపాటు) కొనసాగుతుందని, అయ్యప్ప దేవాలయంలో అన్నదాన కార్యక్రమానికి దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు దేవాలయ వైస్ చైర్మన్ వల్లోజు వెంకన్న ,రచ్చ శ్రీనివాస్, గాయం శ్రీనివాసరెడ్డి,కుందూరు పుల్లారెడ్డి, అక్కినేపల్లి శ్రీనివాస్, తంగెళ్ల సాంబ, జెల్లా పెద్ద వీరస్వామి, జెల్లా రాంబాబు,కొమ్ము ఈదారావు, అనంతు మైసయ్య గౌడ్, పరిసర ప్రాంత స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం

మున్సిపాలిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం

**చిట్యాల విశాలభారతి:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. వేముల వీరేశం గెలుపే లక్ష్యంగా మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో చిట్యాల పట్టణంలోని 6వ వార్డు వెంకటాపురంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం చైర్మన్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అరు గ్యారెంటీల ను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసి ప్రతి పేదవాడి అభ్యున్నతికి పాటుపడతామని తెలిపారు. ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని నకిరేకల్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశంని అధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య,శేపూరి యాదయ్య,జిట్టా చంద్రకాంత్, జేరిపోతుల సత్యనారాయణ, సాగర్ల గోవర్ధన్, కాకులారపు బొర్రారెడ్డి, కుమిదాల నర్సిరెడ్డి, ఎల్ల మల్లేష్,పాల శివ, నారబోయిన శ్రీశైలం, నారబోయిన కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వార్డు సభ్యురాలి కుటుంబాన్ని పరామర్శించినఎంపీ కవిత

**మహబూబాబాద్ విశాల భారతి:** డోర్నకల్ మండలం,15వ వార్డు కౌన్సలర్ మౌనిక యశోదర్ జైన్ అత్త నిర్మల బాయి గురువారం అనారోగ్యంతో మృతి చెందగా డోర్నకల్ లోని వారి స్వగృహానికి చేరుకుని పార్థివ దేహానికి రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సురేందర్ జైన్, మన్యు, మల్లం అనిల్ తాళ్లూరి హనుమ, పరకాల శ్రీనివాస్ రెడ్డి,



కే ఎస్ ఎన్ రెడ్డి ముత్యం వెంకన్న, మైను పాషా తదితరులు ఉన్నారు.



## బిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తిని గెలిపించండి - సంజయ్ దాస్

**చిట్యాల విశాలభారతి:** నకిరేకల్ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు , బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 3,10, 12 వార్డు లలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గాన్ని ముఖ్య మంత్రి కేసీఆర్,మంత్రులు కేటీఆర్, గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సహకారం తో అన్ని రంగాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి అభివృద్ధి చేశారని మూడో సారి ఓట్లు వేసి ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. చిట్యాల మున్సిపాలిటీ లో అత్యాధునిక పద్ధతిలో వైకుంఠధామం,పలు వార్డుల్లో సిసి రోడ్లు,ప్రజల సౌకర్యార్థం కూరగాయల మార్కెట్ నూతన భవనాలు రూపు దిద్దుకుంతున్నాయని మరోసారి చిరుమర్తి గెలిస్తే చిట్యాల మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, వెంకట్ రెడ్డి, జోగు అశోక్, కొల్లోజు శ్రీనివాస్, ఏనుగు నర్సిరెడ్డి,కూనూరు శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ పాలనే శ్రీరామరక్ష

వేమూరి సత్యనారాయణ

**మునగాలవిశాలభారతి:** మునగాల మండలం పరిధిలోని నరసింహపురం గ్రామంలో ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్, రెండవ సారి ఎమ్మెల్యేగా బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపు కోసం గ్రామంలో గడపగడపకు కేసీఆర్ అందించే సంక్షేమ పథకాలను. ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి కోదాడ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ ను గెలిపించాలని. స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు. ప్రచారం చేశారు. ఈ సందర్భంగా స్థానిక మండల నాయకులు వేమూరి సత్యనారాయణ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు బొమ్మ చిన్న వెంకన్న కారంగుల సైదులు మాట్లాడుతూ. కెసిఆర్ పాలనే ప్రజలందరికీ శ్రీరామరక్షని. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళలాగా. రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ. సామాన్య మధ్యతరగతి ప్రజల రైతుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టి . అందరి మన్ననలు పొందుతూ అభివృద్ధిలో దూసుకుపోతున్న కెసిఆర్ గారి సర్కారుకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని అన్నారు . ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో బొల్లం మల్లయ్య యాదవును గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు ఇంకా ఈ కార్యక్రమంలో అల్లి చిన్నరామయ్య, అల్లి కనకారావు ,బొమ్మ అంజయ్య కేశగాని వెంకన్న ,చెరువుపల్లి లింగయ్య, వీరబోయిన శ్రీను, కేశబోయిన వెంకన్న, పానుగుల లింగయ్య, భారి లక్ష్మయ్య, బారి బొబ్బయ్య ,వీరబోయిన ముత్తయ్య ,బాలిన నాగేశ్వరరావు, చెర్వుపల్లి గోపి, బుద్ధి సాయి తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి అధ్యక్ష ప్రమాణ స్వీకారోత్సవం

**భువనగిరి విశాల భారతి:** జిల్లా ఆధీనంలో భువనగిరి నూతనంగా పట్టణం పద్మశాలి అధ్యక్షులుగా ఎర్రగుంట వెంకటేశం ఎన్నుకోవడం జరిగింది పద్మశాలీల సమస్యలు పరిష్కరించడంలో నేను ముందు అందులో ఉంటానని మరియు వారి సమస్యల ఎప్పటికప్పుడు వారి అభ్యున్నతికి చేస్తానని సుమంగళి ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు తెలంగాణ మచ్చ ప్రభాకర్ , జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశం గారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి చిక్కు వెంకటేశం వారి ఆధ్వర్యంలో బోనగిరి పట్టణ పద్మశాలి అధ్యక్ష మరియు కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారోత్సవం చేయించినారు ఈ కార్యక్రమంలో చిక్క నరసింహ చిక్క దేవదాస్ సామల భాస్కర్ గాడిపెల్లి శ్రవణ్ శ్రీశైలం గొట్టిపాముల బాబురావు గుర్రం పాండురంగ గజ్జం పుష్పలత చింత కింది శ్రీధర్ భోగ గోపి మిరియాల శ్రీనివాస్ వింగి వైకుంతం భోగ శివ మిరియాల శ్రీనివాస్ వీరి అధ్యక్షతన 35 వార్డు నుంచి కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు మరియు బోనగిరి పట్టణ అధ్యక్షులుగా ఎర్రగుంట వెంకటేశం ఉపాధ్యక్షులుగా గుర్రం శీను కైరం కొండ వెంకటేశం ప్రధాన కార్యదర్శి చిందం కృష్ణ కోశాధికారి భోగ శివకుమార్ బోనగిరి నరేందర్ స్వయ కార్యదర్శి జిల్లా జగదీష్ కే ప్రభాకర్ ప్రచార కార్యదర్శి భోగ సాయి బాబు పులగం నారాయణ కార్యవర్గ సభ్యులు ఎర్రగుంట విట్టల్ సామల రవీందర్ నామాల వెంకటేష్ సుంకి కృష్ణ బుజ్జ శ్రీనివాస్ కుమార్ కైరం కొండ బాలరాజ్ సిద్దుల రఘు మరియు పట్టణ పద్మశాలి అందరూ పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి మండపంలో గణపతి పూజ హోమం

**భువనగిరి విశాల భారతి** : శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరి నగర్ బ్రహ్మశ్రీ డాక్టర్ చంద్రమౌళి గురుస్వామి తిరుపతి వాస్తవ్యులు మరియు వారి కుమారులు బ్రహ్మశ్రీ శ్రీ వెంకటేశ్వర శర్మ ప్రధాన తాంత్రి వర్యులు ఆశీస్సులతో మరియు ఆలయ నిత్య అర్చకులు నరేందర్ శర్మ పర్యవేక్షణలో 18వ మండల మహోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది ఉదయం గణపతి హోమం ఉదయాస్తమాన పూజలు నవాభిషేకాలు వస్త్ర అలంకరణ పుష్పాలంకరణ నిత్యపూజ గోపూజ ధ్వజ రోహపూజ మహా సుదర్శన హోమం బ్రహ్మశ్రీ శివ కిరణ్ శర్మ చండీ ఉపాసకులు గారి ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి రెడ్డి సత్యం కోశాధికారి శ్యాంసుందర్ ఘటాని ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్ , మాజీ చైర్మన్ అయిత రాములు మంచాల ప్రభాకర్ గణపతి హోమం దాతలు మంచుకొండ వినోద్ రావుల శ్రీధర్ చీకటి మల్ల రాములు ఉపేష్ చారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినారు.

# తెలంగాణలో అధికారం కాంగ్రెస్ పార్టీదే - మాజీ ఎమ్మెల్యే వీరేశం

- బిఆర్ ఎస్ ని గద్దె దించుడే లక్ష్యం
- నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం
- నార్కట్పల్లి ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే వీరేశం



**నార్కట్ పల్లి విశాలభారతి:** ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిఆర్ఎస్ పార్టీని గద్దె దింపుడే లక్ష్యమని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. నార్కట్పల్లి మండలం అక్కెనపల్లి, పల్లె పహాడ్, బెండల్ పహాడ్, బాజ కుంట గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పి ఓడించాలని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దించాలని భావించి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన సిపిఐ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలు అమలు చేస్తోందో నేను చేప్తుతుంటే ఇక్కడ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బూతులు తిట్టడం తప్ప ఏమి చేస్తాడో చెప్పడు. కెసిఆర్ 200 కోట్లు పెట్టిన ఇక్కడ బిఆర్ఎస్ పార్టీ గెలుపు పొందే ప్రసక్తి లేదు. కరోనా సమయంలో నేను నా ప్రాణాలు తెగించి మరి తిరిగాను ఆపదలో ఉన్న వారి కోసం సహాయం చేసే గుణం నాది తన అవసరాలకు వాడుకునే త్వతం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిది సోనియా గాంధీ ప్రకటించిన 06 గ్యారంటీ స్కీమ్ లను ప్రతి లబ్ధిదారులకు అందిస్తాం. ఈ మండలంలోనే బ్రాహ్మణవెల్లంల 150, ఔరవాణి లో 100 డబుల్ బెడ్ ఇండ్లులను నిర్మాణం చేస్తే ఈ 5 సంవత్సరాలలో కనీసం వాటిని పంపిణీ చేయాలేదు. నేను ఎంఎల్ఏ గా ఉన్నప్పుడుu బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు 96 శాతం పనులు పూర్తి చేసుకున్నాం నేటి వరకు ఒక చుక్క నీరు అందిచలేదు ఈ గ్రామంలో కమ్యూనిటీ హాల్, మార్కెట్ ను నిర్మాణం పూర్తి చేసుకుందాం. నవంబర్ 30 నాడు చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మేనిఫెస్టో లో ప్రకటించిన పథకాల గూర్చి ప్రజలకు వివరించి హస్తం గుర్తుకు ఓటు వేసేలా కృషిచేయాలని కార్యకర్తలకి సూచించారు. అనంతరం వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు ఎస్ఎంసి చైర్మన్ మర్రి రాజ్ కుమార్, జంగిలి లింగయ్య, ఎండి అక్బర్, ఎండి అన్వర్, ఎండి సోను, మర్రి రాములు, తో పాటు 50 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి లోడంగి శ్రవణ్, పూస బాలకృష్ణ, ఎన్నారై దుబ్బాక అమరేందర్ రెడ్డి, అక్కినేపల్లి సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాయం శ్యాంసుందర్ రెడ్డి,గాయం శ్రీధర్ రెడ్డి, మాజీ మాజీ ఎంపిటిసి కొమ్ము లింగయ్య, పల్లేపహాడ్ సీనియర్ నాయకులు రాంరెడ్డి, ఎంపిటిసి లక్ష్మమ్మ, బెండల్ పహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు లొడంగి శ్రీనివాస్, ఖమ్మంపాటి వెంకన్న, చిరబోయిన రాజు, కోణం సత్యం, భాకి రత్న కుమార్, నాయకులు మాజీ సర్పంచ్ తోడుసు వీరయ్య, జాన్ రెడ్డి బూడిదపాటి సైదిరెడ్డి , కందాల వెంకటరెడ్డి, పల్లె అంజనేయులు గౌడ్, దుబ్బాక రజనీకాంత్ రెడ్డి, నేత గాని కృష్ణ శంకర్ రమేష్ శ్రీను గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ కు బిగ్ షాక్

- పెరుగుతున్న ఏనుగు బలం
- పట్టణంలో కారు టైర్ పంచర్ తో ఏనుగు ఎక్కుతున్న కౌన్సిలర్లు
- బిఎస్పీలో చేరిన కౌన్సిలర్ అన్నేపర్తి రాజేష్

**సూర్యాపేట విశాలభారతి:**సూర్యాపేట నియోజకవర్గంలో కారు జోరుకు బ్రేకులు పడుతున్నాయి. ఎన్నికల దగ్గర పడుతున్నా కొద్ది బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు వరుసగా బీఎస్పీ పార్టీలోకి క్యూ కడుతున్నారు. దీంతో ఏనుగు బలం పెరిగి పోతుండగా,కారు జోరు తగ్గుతుంది. దీంతో నియోజకవర్గం వ్యాప్తంగా బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ గెలుపు నల్లేరు మీద నడకేనని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం 20వ వార్డు కౌన్సిలర్ అన్నేపర్తి రాజేష్,పెన్ పహాడ్ మండల సీనియర్ నాయకుడు మామిడి శోభన్ బాబు బి.ఎస్.పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ గారి సమక్షంలో బిఎస్పి పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ రాజేష్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో ప్రజా ప్రతినిధులకు గుర్తింపు లేదని అన్నారు. నాలుగు సంవత్సరాల కాలంలో మంత్రి కనీసం నాలుగు సార్లు కలిసే అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మంత్రి జగదీశ్ రెడ్డి అహంకారానికి బలైన వారు చాలామంది ప్రజాప్రతినిధులు ఉన్నారని,కానీ వారు బయటపడడం లేదని అన్నారు. నన్ను చూసి ఇకనైనా బయటికి రావాలని పిలుపునిచ్చారు.బహుజనులు అంతా ఏకమై వట్టె జానయ్య యాదవ్ గారిని గెలిపించాలని కోరారు.అనంతరం బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ గారు మాట్లాడుతూ..ఒక్కసారి గెలిపిస్తేనే దామోదర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన సంఘటనలు ఉన్నాయని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో భాగంగా జగదీష్ రెడ్డికి అవకాశం కలిపిస్తే దోపిడి దొంగగా మారి సూర్యాపేట సంపదను దోచుకున్నాడని అన్నారు.మంత్రి తన మామ మధుసూదన్ రెడ్డి ద్వారా ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తే, వారు తప్పని పరిస్థితులో రోడ్డు ఎక్కితే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు తీసుకోకపోతే మంత్రి జగదీష్ రెడ్డి ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు.నా వద్దకు వచ్చిన వారిని భయభ్రాంతులకు గురి చేయడంతో పాటు, ఫోన్లు కూడా టాప్ చేస్తున్నారని, మనం ప్రజా స్వామ్యంలోనే బతుకుతున్నామా అని ప్రశ్నించారు.అరాచకాలకు అక్రమాలకు పాల్పడుతున్న నాయకులకు నవంబర్ 30 వ తేదీన సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు ఓటు రూపంలో తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.పాచ్చనాయక్ తండాలో అభివృద్ధి చేయలేదని వెంటపడి తరిమిన మా అక్క చెల్లెళ్లకు కాళ్లు కడిగితే తప్పేముందని, దాన్ని కూడా అపహస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.46 జీఓ ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగినా మంత్రి దానిపై స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.నియోజకవర్గ ప్రజలకు ఆపద వస్తే 108 వచ్చిన విధంగా మీ ముందుకు వచ్చి ఆదుకుంటానని హామీ ఇచ్చారు.ఏ గ్రామంలో ఏ ఇంటికి వెళ్లిన పూర్తిస్థాయి సహకారం అందించి గెలుపు దీవెనలు అందిస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు.నియోజకవర్గ ప్రజలంతా గమనించి బహుజనులు అంతా ఏకమై ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.వార్డు మెంబర్ గా కూడా గెలవని వ్యక్తికి పి.ఏ.సి.ఎస్ చైర్మన్ పదవిని కట్టబెట్టాడని ఆవేదన వ్యక్తం చేశారు.విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు గండూరి పావని కృపాకర్, గండూరి రాధిక రమేష్, ధరావత్ నీలబాయి లింగ నాయక్, మీరా అక్బర్, కుంభం నాగరాజు, బత్తిని వెంకటేశ్, మోదుగు విజయ్, భారీ అశోక్, వట్యాల శేఖర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.



## టీ స్టాల్ లో ముచ్చటిస్తూ ప్రచారం

చిరు వ్యాపారుల సమస్యలు తెలుసుకున్న జానన్న

**సూర్యాపేట విశాలభారతి:** గత నెల రోజులుగా బిజీ షెడ్యూల్ తో విరామం లేకుండా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ గురువారం పట్టణంలోని విద్యానగర్ లోని అజయ్ టీ స్టాల్ లో కాసేపు ముచ్చటించారు.టీ తాగే వాళ్లకు తానే స్వయంగా టీ చేసి అందించారు. టీ తాగుతూ చిరు వ్యాపారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టీ స్టాల్ యజమానితో వ్యాపార వివరాలను, ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బిఎస్పి పార్టీ గెలిస్తే కలిగే ప్రయోజనాల గురించి అక్కడున్న వారికి తెలియజేశారు. ఆయన వెంట బీఎస్పీ పార్టీ పట్టణ ఇన్చార్జి గండూరి కృపాకర్,సూపర్ సైదులు, పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులున్నారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన కీర్తిరెడ్డి

**భువనగిరి విశాల భారతి:** భువనగిరి పట్టణంలోని స్థానిక 28 వ వార్డ్ లో కౌన్సిల్లర్ కైరంకొండ వెంకటేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ కుమార్తె కుంభం కీర్తి రెడ్డి ప్రారంభించారు.. ఇట్టి కార్యక్రమం లో 20 మంది నూతన ఓటర్లు కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అయ్యారు. .వార్డ్ సభ్యులు కైరంకొండ రాజు, మైనారిటీ అధ్యక్షులు ఎండ్ సిరాజ్, పొత్నాక్ సన్నీ, సాయితేజ,, దేశెట్టి సాయి చరణ్,పరిమళ్ రాజ్,సాయి కిరణ్, వరుణ్ మరియు కాలనీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు..




## పోలింగ్ రోజున మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

- పోలింగ్ రోజున నిబద్ధతతో పనిచేయాలి
- ఓటర్ గైడ్ బుక్ ఆవిష్కరణ
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్.

**సూర్యాపేట విశాలభారతి:** ఎన్నికల రోజు మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమైనదని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మైక్రో అబ్జర్వరు శిక్షణా కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు బాలకిషన్ ముండా,కౌశిగాన్, వ్యయ పరిశీలకులు విజయ్ నెట్కే, ప్రమోద్ కుమార్అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక లతో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 210 మంది మైక్రో అబ్జర్వర్ల నియమించామని, 173 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించవలసి ఉంటుందని అన్నారు. పోలింగ్ రోజున ఉదయం 5.30 కి మాక్ పోలింగ్ నిర్వహణ అలాగే మాక్ పోలింగ్ 50 ఓట్లు వేశారా లేదా పరిశీలన చేయాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్ల పోలింగ్ రోజున పోలింగ్ బూత్ లో జరిగే పోలింగ్ ప్రక్రియను పరిశీలన చేయడానికి నియమించడం జరుగుతుందని , బూత్ లో ప్రతి అంశాన్ని పరిశీలన చేయడం జరుతుందని తెలిపారు. పి.ఓ డైరీ లో అన్ని సంఘటనలు ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా పరిశీలన చేయాలని అలాగే ఎంత మంది పోలింగ్ ఏజెంట్లు హాజరు అయినది లేనిది తప్పక చూడాలని అన్నారు. ముఖ్యంగా ఈవీఎం లు సరిగా అనుసంధానం చేశారా మాక్ పోలింగ్ తర్వాత క్లియర్ బటన్ నొక్కరా లేదా పరిశీలన చేయాలని సూచించారు. ఓటర్ ఐడి కార్డుల తో వచ్చి ఓటు వేస్తున్నారా పరిశీలన చేయాలని అన్నారు. ఈవీఎం లు ప్రొపర్ గా సీల్ చేసారా లేదా చూడాలని అన్నారు. 17ఏ సరిగా రాస్తున్నారా అలాగే 17సి ఏజెంట్లకు ఇచ్చారా పరిశీలన చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించబడినవా లేదా పరిశీలన చేయాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్లలకు రెండో శిక్షణ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో ఉంటుందని అన్నారు. మైక్రో అబ్జర్వర్ల సాధారణ పరిశీలకులకి రిపోర్ట్ లు ఇస్తారు. అనంతరం మాస్టర్ ట్రైనర్స్ తో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పోలింగ్ రోజు విది విధానాలు వివరించారు.సాధారణ పరిశీలకులు కౌశిగన్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో ప్రతి అంశాన్ని పరిశీలన చేసి రికార్డ్ లో నమోదు చేయాలని మాక్ పోలింగ్ ఉదయం 5.30 కి జరగాలని అన్నారు. బాలకిషన్ ముండా మాట్లాడుతూ కేటాయించిన పి.ఎస్. లో ప్రశాంతంగా నిబద్ధతతో పనిచేయాలని పరిశీలనకు ప్రాధాన్యత ఉండాలని అన్నారు. వ్యయ పరిశీలకులు విజయ్ నేటెకె , ప్రమోద్ కుమార్ పోలింగ్ రోజు విధులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అనంతరం ఓటర్ గైడ్ బుక్, కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ ఏ.జి.ఎం. జ్యోతి, ఎల్.డి.యం. బాపూజీ, డి.పి.ఓ సాంబి రెడ్డి, ఏ. ఓ సుదర్శన్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్స్ రమేష్, వెంకటేశ్వర్లు, బ్యాంక్, ఎల్.ఐ.సి సిబ్బంది , ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వపరి పాలన దినోత్సవ

**మోతె విశాల భారతి:**మోతె మండల కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో బుధవారం స్వపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులైన విద్యార్థులు ఉత్సాహంగా పాఠాలను బోధిస్తూ ఎంతో బోధనానుభవాన్ని గడించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గుండ్లపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగలని, విద్య ద్వారా బంగారు భవిష్యత్తు సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు కలెక్టర్,డీఈవో, ఎంయల్యే వేషధారణలో అలరించారు.. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అనిల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే మోసపోతాం

- అభివృద్ధి నిరోధకులతో జాగ్రత్త
- పదేండ్ల పనితనాన్ని ప్రజలు గుర్తించాలి
- బీఆర్ఎస్‌తోనే అందరికీ న్యాయం
- కేసీఆర్ పాలన లో రాష్ట్రం సుభీక్షం



**సూర్యాపేటవిశాలభారతి:** సూర్యాపేటలో మంత్రి జగదీష్ రెడ్డి పదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధిని, ఆయన పనితనాన్ని గుర్తించి మరోసారి ఆశీర్వదించాలని ఆయన సతీమణి గుంటకండ్ల సునీత జగదీశ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంత్రి, సూర్యాపేట భీఆర్ఎస్ అభ్యర్థి జగదీష్ రెడ్డి కి మద్దతుగా గురువారం ఆరవ వార్డులోని దాసాయిగూడెం లో గడపగడపకు తిరుగిన సునీతమ్మ బొట్టు పెడుతూ మ్యానిఫెస్టో వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పాలకుల పాలనలో సూర్యాపేట పట్టణంలో 14 రోజులకోసారి నీళ్లు వచ్చేవని, ఇప్పుడు మిషన్ భగీరథ పుణ్యమా అని రోజూ తాగునీళ్లు వస్తున్నాయన్నారు. మూసీ మురికి నీటి గోస తీర్చిన జగదీష్ రెడ్డి గారిని మరోసారి గెలిపించండి అని కోరారు.జగదీష్ రెడ్డి గారి కంటే ముందు ఎమ్మెల్యేగా పనిచేసి ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న తన పాలనలో ఏమీ అభివృద్ధి చేశాడో చెప్పగలడా అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు పైసా పనిచేయని నాయకులు మోసపూరిత మాటలతో అయోమయానికి గురిచేస్తున్నారని, అలాంటి వారితో జాగ్రత్తగా ఉండాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే మోసపోతాం అన్న సునితమ్మ అభివృద్ధి నిరోధకులతో జాగ్రత్త అంటూ ప్రజలకు సూచించారు.బీఆర్ఎస్‌తోనే అందరికీ న్యాయం జరుగుతుందన్నారు.కేసీఆర్ పాలన లో రాష్ట్రం సుభీక్షం గా ఉంటుంది అన్నారు. సూర్యాపేట అభివృద్ధి విషయంలో 2014 ముందు తర్వాత ఏ విధంగా అభివృద్ధి చెందిందో ప్రజలే ఆలోచన చేయాలని కోరారు. మరోసారి అవకాశం ఇస్తే పారిశ్రామిక హబ్ ఏర్పాటు చేసి 10,000 మంది యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పాలన ఉండబోతుందన్నారు.మరోసారి ఆశీర్వదిస్తే మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3000 , రూ.400కు గ్యాస్ సిలిండర్, తెల్ల రేషన్ కార్డు కలిగిన 93 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల కేసీఆర్ బీమా పథకం, రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు నిర్మాణం, వంటి పథకాలను బీఆర్ఎస్ అమలు చేస్తుందని తెలిపారు. ఈ నెల 30 న కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



# సాయి సన్నిధిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**చిట్యాలవిశాలభారతి:** చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ సమీపంలోని శ్రీ సాయి బాబా దేవాలయంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంనీ మరింత అభివృద్ధి చేయడం కోసం మరోసారి బిఆర్ఎస్ అధికారంలోకి రావాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆదిమల్లయ్య, పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, వనమా వెంకటేశ్వర్లు, కూనూరు సంజయ్ దాస్, తెరటుపల్లి హనుమంతు, రంగ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# అరేయ్.. తురేయ్ అనే వ్యక్తి అవసరమా?

- మీ ఇంటి ఆడబిడ్డను .. ఒక్క ఛాన్స్ ఇవ్వండి
- పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి

**పాలకుర్తి విశాల భారతి:** మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ప్రజలంటే లెక్కలేదని, వాళ్లను అరేయ్.. తురేయ్ అంటూ అవమానిస్తారని పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి అన్నారు. అలాంటి వ్యక్తిని మళ్లీ ఎన్నకుంటే బానిసలుగా మిగిలిపోకతప్పదని అన్నారు. గురువారం పాలకుర్తి మండలంలోని మంచుప్పుల, చెన్నూరు గ్రామాల్లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా సీనియర్ జర్నలిస్ట్ విఠల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. తమ సమస్యలను చెప్పుకున్నారు. అనంతరం యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. అమరవీరుల త్యాగాల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కేవలం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీగా మారిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ మారుస్తానని చెప్పి, అప్పుల కుప్పగా మార్చిన ఘనత కేసీఆర్ ది అని అన్నారు. ఇక మంత్రి ఎర్రబెల్లికి ప్రజల మనోభావాలతో లెక్కలేదని, వాళ్ల మధ్య గొడవలు పెట్టేందుకు ప్రయత్నిస్తారని అన్నారు. అందుకు దళిత బంధు గురించి ఆయన మాట్లాడిన వ్యాఖ్యలే నిదర్శమని అన్నారు. ఎప్పుడూ అధికార దాహమే తప్ప ప్రజల గురించి ఆయన పట్టించుకోరని ఆరోపించారు. దయాకర్ రావును మళ్లీ గెలిపిస్తే క్యాంపు ఆఫీస్ విస్నూరు దొర గఢీలా మారుతుందని హెచ్చరించారు. పోరుగడ్డ పాలకుర్తిలో పరాయి పెత్తనం అవసరమా అని ప్రశ్నించారు. తనను గెలిపిస్తే పాలకుర్తి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. దయాకర్ రావుకు మూడు సార్లు అవకాశమిచ్చారని, తనకు ఒక్క ఛాన్స్ ఇవ్వాలని కోరారు. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తానని అన్నారు.రేవంత్ రెడ్డి, ఝాన్సీరెడ్డి సమక్షంలో భారీగా చేరికలు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రాఘవ రావు, శాతాపురం సర్పంచ్ పసులాది సుశీల, సీనియర్ నాయకుడు పసులాది వెంకటేశ్, ఉప సర్పంచుల ఫోరం పాలకుర్తి మండల అధ్యక్షుడు, చెన్నూరు ఉప సర్పంచ్ ఆకారపు ఉపేందర్ తదితరులు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. పార్టీలోకి కొత్తగా చేరిన వారికి తగిన ప్రాధాన్యం ఇస్తామని, యశస్వినిరెడ్డి గెలుపు కోసం పని చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. ఈ 14 రోజులు కష్టపడి పని చేయాలని నేతలు, కార్యకర్తలకు సూచించారు.



# నేడు మణుగూరులో రాహుల్ గాంధీ పర్యటన

**మణుగూరు విశాల భారతి :** తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ శుక్ర వారం మణుగూరులో పర్యటించనున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మణుగూరు పార్టీ కార్యాలయం విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఆయన పర్యటనతో పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపుకుందన్నారుఒక్క రోజులోనే ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించి ప్రచారం చేయనున్నట్లు అయన అన్నారు.ఆయన ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్పోర్టుకు చేరుకొని అక్కడి నుంచి హెలికాప్టర్లో ఉదయం 11గంటలకు పినపాక నియోజకవర్గం లోని ప్రధాన కేంద్రమైన మణుగూరు పట్టణానికి చేరుకోనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు వరకు అంబేద్కర్ సెంటర్ నుండి పూల మార్కెట్ వరకు రోడ్ షో కార్నర్ సమావేశాల్లో పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. కావున కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం నర్సంపేట, వరంగల్ ఈస్ట్, వెస్ట్ అక్కడి నుండి రోడ్డు మార్గంలో రాజేంద్రనగర్ చేరుకొని అక్కడ ప్రచార సభలో పాల్గొననున్నారు అనంతరం ఆయన ఢిల్లీకి చేరుకుంటారని వారు తెలిపారు.



# దగాకోరు కాంట్రాక్టర్లకు బుద్ధి చెప్పండి

- అభివృద్ధే ధ్యేయంగా వచ్చిన మీ బిడ్డను గెలిపించండి
- మునుగోడు బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి
- కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో భారీగా చేరికలు



**మునుగోడు, విశాల భారతి:** మునుగోడు గడ్డపై ముసుగులు మారుస్తూ వస్తున్న దగాకోరు కాంట్రాక్టర్లను తరిమి కొట్టాలని, క్లీన్ఇమేజ్ తో మీ కోసం వచ్చిన మీ గడ్డ బిడ్డను గెలిపించాలని బీజేపీ నేత, మునుగోడు నియోజకవర్గ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కృష్ణారెడ్డి నారాయణపురం మండలంలోని గుజ్జ, మల్లారెడ్డిగూడెం, గొల్లగూడెం, లింగంవారిగూడెం, చిమిర్యాల తదితర గ్రామాల్లో పర్యటించారు. ప్రతీ గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తనను ఆదరించి గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యువత బంగారు భవిష్యత్‌కు బీజేపీ ప్రభుత్వం భరోసా నిస్తుందన్నారు.

**జోరుగా బీజేపీలో చేరికలు**

చలమల్ల క్రిష్ణారెడ్డి నాయకత్వానికి ఆకర్షితులైన చౌటుప్పల్ మండలం ధర్మాజి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కొంతం భాస్కర్ రెడ్డి, కన్నమోని శ్రీనివాస్, జక్కలి శ్రీకాంత్, గుడ్డేటి వీరేశ్, గునుగంటి శ్రీనివాస్, కొంత జితేందర్ రెడ్డి, కొంత రవి,చందుపట్ల రాజు బీజేపీ పార్టీలో చేరారు. వారికి కృష్ణారెడ్డి కాషాయం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మునుగోడు కృష్ణారెడ్డిని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. లింగం వారి గూడెంకు చెందిన వివిధ పార్టీల నాయకులు కృష్ణారెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు.

**ఆందోల్‌మైసమ్మ వరకు బీజేపీ కార్యకర్తల ర్యాలీ**

చలమల్ల క్రిష్ణారెడ్డి వచ్చే ఎన్నికల్లో మునుగోడు ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుపొందాలని కాంక్షిస్తూ గురువారం పంతంగి గ్రామానికి చెందిన 50 మంది బీజేపీ కార్యకర్తలు పంతంగి నుంచి ఆందోల్ మైసమ్మ వరకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా వారిని చలమల్ల కృష్ణారెడ్డి అభినందించి సన్మానించారు.



# మాదిగ సామాజిక వర్గం మద్దతు బిఆర్ఎస్ కే

**తుంగతుర్తి విశాల భారతి:** తుంగతుర్తి నియోజకవర్గంలోని మాదిగ సామాజిక వర్గం మద్దతు బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ కి ఇస్తున్నామని మాదిగ సామాజిక వర్గ నాయకులు ఆకారపు సైదులు, తడకమళ్ళ రవికుమార్ గురువారం నాడు తుంగతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గానికి డాక్టర్ గాదరి కిషోర్ ఎమ్మెల్యే అయిన తర్వాతనే మాదిగలకు రాజకీయంగా అన్ని రంగాలలో మున్సిపల్ చైర్మన్లను, మార్కెట్ కమిటీ చైర్పర్సన్, జడ్పిటిసి, ఎంపీపీ, సింగిల్ విండో చైర్మన్లను, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ నెంబర్లుగా అవకాశాలు కల్పించిన ఘనత గాదరి కిషోర్ కుమార్ దే అని అన్నారు దళిత బంధు పథకం కూడా 90 శాతం మాదిగలకే కేటాయించారని అన్నారు కాంగ్రెస్ పార్టీ మాదిగలను హత్యలు చేసి రౌడీలుగా మార్చిన చరిత్రను ఇంకా ప్రజలు మరువలేదని అలాంటి కాంగ్రెస్ పార్టీకి మాదిగల మద్దతు ఉండదని మాదిగల అభ్యున్నతికి 10 ఏండ్ల పాటు కృషి చేసిన డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ కి ఉంటుందని ఈనెల 30వ తారీఖున జరిగే అసెంబ్లీ ఎన్నికలలో మాదిగలు అత్యధిక సంఖ్యలో పాల్గొని గాదరి కిషోర్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని తుంగతుర్తి గడ్డమీద మూడోసారి గులాబీ జెండా ఎగడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జాతి నాయకులు పోలేపాక సోమయ్య, మల్లేపక వెంకన్న, గుడిపాటి వీరయ్య, చింతకుంట్ల మనోజ్, కాసర్ల చంటి,చింతకుంట్ల పరమేష్, పుల్లూరి పరుశరాములు, గడ్డం సోమేష్, మిట్టగడుపుల విజయ్, చెడుపాక వెంకన్న, చింతకుంట్ల సురేష్, బొజ్జ గిరి, బొంకూరి సైదులు, ఇరుగు సురేష్, బొంకురి మల్లేష్ , ప్రవీణ్ బొంకురి మధు, కొండగడుపుల వెంకటేష్, తడకమళ్ల బిక్షం, మధు, శివకుమార్, బానుప్రకాష్, శ్రీకాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కార్యకర్తల ప్రచార జోరు...!

**రామన్నపేట విశాల భారతి:** రామన్నపేట మండలం కేంద్రంలోని బీసీ కాలనీ, వంజరివాడ, పేరకవాడలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రోజున రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జమీరుద్దీన్ ఆధ్వర్యంలో నకిరేకల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం విజయం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇంటింటా ప్రచారం నిర్వహించారు.నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వీరేశం చెయ్యి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందని వాటిని ఓటర్లకు కార్యకర్తలు వివరించి కరపత్రాలను అందజేశారు.ప్రచార కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, ఎంపీటీసీలు ఎండి రేహన్, వనం హర్షిణీ చంద్రశేఖర్, సాలువేరు రోజా లింగం, మండల కాంగ్రెస్ నాయకులు యండి. నాసర్, ఎండి మైబూబలి, గొలుసుల ప్రసాద్, ఎండి అక్రం, మోటే రమేష్, మహేష్, కొమ్ము శేఖర్, గురుకు శివ, గోవర్ధన్, రామిని రమేష్, జెల్లా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గ్యార్మీ షరీఫ్

- పట్టణంలో గ్యార్మీ జెండాతో ఊరేగింపు
- మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**ఆమనగల్లు, విశాల భారతి:**ఆమనగల్లు పట్టణంలో గురువారం గ్యార్మీ వేడుకలను ముస్లిం మైనారిటీలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా మౌలాలి పహాడ్ దర్గా సమీపంలోని గౌసే పాక్ చిల్లా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ముస్లింల మత గురువు హజ్రత్ సయ్యద్ జిలాని పాషా ఖాద్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ ముస్లిం మైనారిటీ లతో కలిసి గ్యార్మీ షరీఫ్ జెండాతో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గౌసేపాక్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు, దువా కార్యక్రమాలు నిర్వహించారు. మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్ ఆధ్వర్యంలో అతని నివాసంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్, మత గురువు లు మౌలానా అబ్దుల్ కరీం, అబ్దుల్ వాహెబ్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



# జవహర్ లాల్ నెహ్రూకు పిల్లల అంటే ఎనలేని ప్రేమ

**పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి.**

**సైదాపూర్, విశాల భారతి:** మాజీ భారత ప్రధాని జవహరర్ లాల్ నెహ్రుకు పిల్లలంటే ఎనలేని ప్రేమ అని.. అందుకే నెహ్రూ పుట్టిన రోజును స్వయం పరిపాలన దినోత్సవంగా జరుపుకుంటామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి అన్నారు. మండలంలోని ఆకునూర్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వయం పరిపాలన దినోత్సవం పురస్కరించుకొని కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్యా బోధన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని అన్నారు. కష్టపడితేనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హన్మండ్ల భాస్కర్, బైరి సుధాకర్, గూడూరి రవీందర్ రెడ్డి, శాంత కుమార్ సింగ్, గోదారి సమ్మయ్య, భక్తు రాజకుమార్, పోగుల విజయ్ కుమార్, గుడెల్లి అంబిక, చిగుర్ల రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు

**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి**

**కోదాడ విశాల భారతి:**కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. అనంతగిరి మండల పరిధిలోని అమీనాబాద్ బొజ్జగూడెం తండా గ్రామంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు గ్రామ ప్రజలు పూలు వర్షంతో హారతులతో ఉత్తమ్ పద్మావతికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉత్తమ్ పద్మావతి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం కొస్తేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీలు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆ సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రామ, అమీనాబాద్ సర్పంచ్ కోటేశ్వరరావు, బొజ్జ గూడెం తండా సర్పంచ్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదుల కృష్ణయ్య, సైదులు, బుర్ర పుల్లారెడ్డి, స్వరూప, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

**స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి**



**మంచిర్యాల, విశాల భారతి:**రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి , డిఐజి ఉత్తర్వుల మేరకు, మంచిర్యాల జిల్లా డిసిపి సుధీర్ రామ్ నాధ్ కెకన్ ఐపిఎస్. మరియు బెల్లంపల్లి సబ్ డివిజన్ ఏసీపీ సదయ్య ఆదేశాల మేరకు మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ ఆధ్వర్యంలో, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు రాబోయే అసెంబ్లీ ఎలక్షన్స్ సందర్భంగా, ప్రజలందరూ తమ ఓటు హక్కుని నిర్భయంగా సద్వినియోగం చేసుకునే విధంగా రామాలయం నుండి అంగడిబజార్, సూపర్ బజార్, ఠాగూర్ స్టేడియం, గంగా కాలనీ, భగత్ సింగ్ నగర్, రాజీవ్ చౌక్ వరకు రామకృష్ణాపూర్ లో 50 మంది మందమర్రి సర్కిల్ పోలీస్ సిబ్బంది, ఫాస్ట్ కంపెనీ బెటాలియన్ సిఆర్పిఎఫ్ తో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని, స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కవాతు లో బెల్లంపల్లి ఏసీపీ సదయ్య మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్ దేవాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై ఆంజనేయులు , కాసిపేట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంగారాం, మందమర్రి ఎస్సై హరిశేఖర్, పాల్గొన్నారు.



## బూడిదపల్లిలో కాంగ్రెస్ ఇంటింట ప్రచారం

**సైదాపూర్, విశాల భారతి:**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణలో అమలు చేసే పథకాలను కాంగ్రెస్ నాయకులు గురువారం మండలంలోని బుడిదిపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ పథకాల వైఫల్యాలను తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు. రైతులకు ఉచిత విద్యుత్ పథకం వైఎస్ హయాంలో ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీలకు
# ఓటు వేస్తే అభివృద్ధిని దూరం చేసుకున్నట్టే

**మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**



**బాల్కొండ, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీవి వట్టి మాటలు, కరెంటు కోతలు అని రాష్ట్ర ఆర్అండ్ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. గురువారం బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండలంలోని చౌట్‌పల్లి, బషీరాబాద్‌లో ఎంపీ సురేశ్‌రెడ్డితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కరెంటు కోతల చరిత్రనే తప్ప రైతు కడుపు నిండా కరెంటు ఇచ్చిన చరిత్ర లేదన్నారు. కాంగ్రెస్,బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో వ్యవసాయానికి కరెంటు ఇచ్చి ప్రోత్సహించడం లేదన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలకు పనిచేయకపోతే ఓడగొడతారనే భయంతో పాటు పనిచేస్తే ఓటు వేసి గెలిపిస్తారని భరోసా కూడా ఉండాలన్నారు. చౌట్‌పల్లిని రూ.60.36కోట్లతో అభివృద్ధిని అందించాన్నామన్నారు. సబ్‌స్టేషన్, గోదాం నిర్మించామన్నారు.చెరువుల మరమ్మతులకు నిధులు మంజూరు చేయించామన్నారు. తనకంటే ముందు పనిచేసిన వారు, బీఆరెస్ కంటే ముందు ఉన్న పార్టీలు ఈ గ్రామాల్లో ఇలాంటి అభివృద్ధి ఎందుకు అందించలేదో ఆలోచించాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రశాంత్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి గెలిపించుకుందామన్నారు. ఎంతో అభివృద్ధిని అందించిన మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మన దగ్గరకు వచ్చి ఓటు అడిగే నైతిక హక్కు,సతా ఉన్నాయన్నారు. తెలంగాణకు సైనికుడిగా ఉన్న కేసీఆర్‌ను కొడితే ఒక్కరు కూడా ఊరుకోరని గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# గడప గడపకు బిఆర్ఎస్

**ఆమనగల్లు, విశాల భారతి:**కల్వకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ కు మద్దతుగా గురువారం మాడ్గుల మండల పరిధిలోని అర్కపల్లి గ్రామంలో సింగిల్ విండోడైరెక్టర్ కళ్ళు రాజవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకుల ఇంటింటికి తిరుగుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి జైపాల్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ఎస్ కె జమిల్, ఏర్పుల శివలింగం కర్నాటి చెన్నకేశవులు, యాచారం శంకర్ గౌడ్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కుని నిర్భయంగా సద్వినియోగం చేసుకోవాలి

**బెల్లంపల్లి ఏసీపీ సదయ్య**

**రామకృష్ణాపూర్, విశాల భారతి :**ప్రజలందరూ స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కు ను వినియోగించుకోవాలని బెల్లంపల్లి ఏసీపీ సదయ్య పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఉత్తర్వుల మేరకు, మంచిర్యాల జిల్లా డిసిపి సుధీర్ రామ్ నాథ్ కెకన్, బెల్లంపల్లి సబ్ డివిజన్ ఏసీపీ సదయ్య ఆదేశాల మేరకు మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రానున్న సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలందరూ తమ ఓటు హక్కుని నిర్భయంగా సద్వినియోగం చేసుకావాలని ప్రజలకు మనో ధైర్యం కల్పించేందుకు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామాలయం నుండి అంగడిబజార్, సూపర్ బజార్, ఠాగూర్ స్టేడియం, గంగా కాలనీ, భగత్ సింగ్ నగర్, రాజీవ్ చౌక్ వరకు మందమర్రి రామకృష్ణాపూర్ సర్కిల్ లోని 50 మంది పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ ఉమెన్ బెటాలియన్ ఫోర్స్ తో కలిసి గురువారం ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపీ సదయ్య మాట్లాడుతూ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కవాతులో బెల్లంపల్లి ఏసీపీ సదయ్య, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు, కాసిపేట్ ఎస్ఐ గంగారాం, మందమర్రి ఎస్సై హరిశేఖర్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లోకి ఇండిపెండెంట్ సర్పంచ్

**నారాయణఖేడ్, విశాల భారతి:**కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో సిర్గాపూర్ ఇండిపెండెంట్ సర్పంచ్ స్వప్న శంకరయ్య స్వామి, ఎంపీటీసీలు వార్డ్ మెంబర్లు, ముఖ్య అనుచరులు 300 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరారు.



## రాజన్నపేట మహిళా రైతులు
# ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ క్షేత్రసందర్శన

**నాబార్డ్ సేవలను అభినందిస్తున్న మహిళలు**

**రాజన్న సిరిసిల్ల, విశాల భారతి:**నాబార్డ్ వారి సౌజన్యంతో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట గ్రామంలో రైతు క్లబ్ మహిళలను ఆయిల్ ఫామ్ తోటల పెంపకంపైన క్షేత్ర పర్యటనకు అశ్వరావుపేటలో గల తెలంగాణ రాష్ట్ర నూనె శుద్ధి కర్మాగారాన్ని సందర్శించారు. దీనితోపాటు అప్పారావుపేట, దమ్మపేటలో గల ఆయిల్ ఫామ్ తోటలతో పాటు నారవారిగూడెంలో గల ఆయిల్ ఫామ్ సెంట్రల్ నర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా మేనేజర్ కళ్యాణ్ మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ సాగుతో అధిక దిగుబడిని పొందవచ్చును. ఒక ఎకరం ఆయిల్ ఫామ్ ద్వారా సంవత్సరంలో లక్ష ఇరవై వేల వరకు ఆదాయాన్ని పొందవచ్చని అన్నారు. ఈ ఆయిల్ ఫామ్స్ చేసిన రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా డ్రిప్పు ద్వారా ఒక ఎకరానికి 57మొక్కలను సబ్సిడీ రూపంలో రైతులకు ఉద్యానవన శాఖ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. అంతర పంటల ద్వారా రైతులు అదనపు పాదాయాన్ని పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ మహేష్, తెలంగాణ ఆయిల్ పేట కార్పొరేషన్ డిప్యూటీ మేనేజర్ నాగబాబు,వీరితో పాటు జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్, రాజన్నపేట సర్పంచ్ ముష్క శంకర్ వీరితోపాటు జన వికాస ప్రతినిధులు గందె మనిషా పెసరి రాజు,దీక్షిత్,30మంది సస శక్తి సంఘం మహిళలు పాల్గొన్నారు.



## బంజారా, గిరిజనుల
# అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యం

**బిజెపి అభ్యర్థి అన్నపూర్ణమ్మ**

**బాల్కొండ, విశాలభారతి:** కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రభుత్వాలు బంజారా, గిరిజనులకు తీవ్ర అన్యాయం చేశాయని బాల్కొండ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నపూర్ణమ్మ మండిపడ్డారు. బాల్కొండ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరేయడమే లక్ష్యంగా భీమ్‌గల్ మండలం రాహత్ నగర్,తాళ్లపల్లి గ్రామాలలో ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ పోడుభూముల పట్టాలు అసలైన లబ్ధిదారులకు ఇవ్వకుండా కేవలం బిఆర్ఎస్ నాయకులకే ఇచ్చుకున్నారని ఏద్దేవా చేసారు. బంజారా,గిరిజనుల అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. దేశంలోనే అతిపెద్ద అవినీతి పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి నియోజకవర్గంలో చేసిన ప్రతీ పనిలో 30% కమిషన్ తీసుకున్నాడని ఆరోపించారు. ప్రధాని మోదీ రాష్ట్రానికి జాతీయ పసుపు బోర్డు కేటాయించడంతో ప్రతిపక్షాలకు దిమ్మతిరిగిపోయిందన్నారు. బాల్కొండలో బిజెపిని గెలిపిస్తే అర్హులందరికీ ఇండ్లు,పెన్షన్లు,రేషన్ కార్డులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. బాల్కొండలో బిజెపికి ఒక్కసారి అవకాశం ఇస్తే ఎప్పుడు చూడనంత అభివృద్ధి చేసి చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు మెండోరా మండలం వెల్గటూర్ తాండ యువకులు బీజేపీలో చేరారు. వారితో పాటు కమ్మర్ పల్లి మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్థులు పలువురు యువకులు అన్నపూర్ణమ్మ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్,మండల అధ్యక్షుడు ములిగే మహిపాల్,లింబాద్రి, సాయిరెడ్డి, తిరుపతి బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే
# ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్**



**బాల్కొండ, విశాల భారతి:**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కమ్మర్ పల్లి మండలం బషీరాబాద్,హాసకొత్తూర్, చౌట్ పల్లి గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలను వివరించారు. ప్రజలను బీఆర్ఎస్ పార్టీ మోసం,దోపిడి చేసిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీపై తిరగబడి తరిమి కొట్టాలని ముత్యాల సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

**చిగురుమామిడి, విశాల భారతి:** బీఆర్ఎస్ ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, తెలంగాణాలో సంప్రదాయ వృత్తులపై ఆధారపడి లక్షలాది కుటుంబాలు జీవిస్తున్నాయని, వీటి పరిరక్షణతో పాటు, కుల వృత్తులపై జీవిస్తున్న కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేస్తోందని మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు అన్నారు. గురువారం చిగురుమామిడి మండల కేంద్రంలో ఆకుల మొగిలి అధ్యక్షతన జరిగిన బీ ఆర్ ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమ్మేళనానికి మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని గ్రామీణ కుల వృత్తులను బీ ఆర్ ఎస్ ప్రోత్సహిస్తోందని అన్నారు. గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేసిందని, మిషన్ కాకతీయతో సాగునీటి వనరులకు పూర్వ వైభవం వచ్చిందని, ఇంటింటికి తాగు నీరు ఇచ్చామని, రోడ్లు బాగు చేశామని, పల్లె ప్రకృతి వనాలు, హరితహారంలో పల్లెలు కళకళలాడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షులు ఆకుల తీరుతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టి.జి.పి.ఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఉప్పులేటి నరేష్



**మందమర్రి టౌన్, విశాల భారతి:**తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటి గురుకులాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యాభివృద్ధికి గత ఐదేళ్లుగా కృషి చేస్తున్న ఉప్పులేటి నరేష్ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమకమయ్యారు. ఈ మేరకు తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మోత్కూరి యాదయ్య ఉత్తర్వులు జారీ చేశారు. మంచిర్యాల జిల్లా, కొమురం భీమ్, ఆసిఫాబాద్ జిల్లాల ఇంచార్జిగా మందమర్రి పట్టణం శ్రీపతి నగర్ కు చెందిన ఉప్పులేటి నరేష్ ను నియమిస్తూ మంచిర్యాల జిల్లా, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో టిజిపిఏ గురుకులాల జిల్లా కమిటీ లను ఏర్పాటు చేసి బలోపేతం చేయాలని లేఖలో ఆదేశించారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించిన వ్యవస్థాపక అధ్యక్షులు మోతుకూరి యాదయ్యకు, రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఊటుకూరి జాన్ కుమార్ కు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్ కు, రాష్ట్ర ఉపాధ్యక్షులు దారా మధు కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కమిటీ నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన బాధ్యతలను నెరవేరుస్తానని నరేష్ పేర్కొన్నారు.



# ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించండి

**బిజెపి అభ్యర్థి బొమ్మ శ్రీరామ్**

**సైదాపూర్, విశాల భారతి:**గురువారం దుద్దనపల్లి, ఎగ్లాస్పూర్, సోమరం, గర్రపల్లి, బూడిది పల్లి, ఆరేపల్లిలో బిజెపి అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో మహిళలు పెద్ద ఎత్తున బొమ్మ శ్రీరామ్ కు మద్దతు పలికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. 9 సంవత్సరాల పాలనలో చేసిన అభివృధి ఎం లేదన్నారు. కమిషన్ల పేరా వేల కోట్లు దోచుకున్నారనీ ఆరోపించారు. హుస్నాబాద్లో పార్టీ కార్యకర్తలకి ప్రజలకు ఎల్ల వేళలా అండగా ఉంటాననీ అన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి, పెరుకపల్లి ఎక్లాస్పూర్ ఎంపీటీసీలు జేల్లా మల్లేష్, కునమల్ల విజయ మొండయ్య, ఆకునూర్ గుండ్లపల్లి సర్పంచులు ముత్యాల రమణారెడ్డి, వీరమల్ల రవీందర్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు పెరుమాండ్ల భరద్వాజ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాడెపు రాహుల్, ఓబీసీ మండలాధ్యక్షులు నెల్లి శ్రీనివాస్, బిజెపి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా
# గడప గడప ప్రచార కార్యక్రమం

**చేవెళ్ల, విశాల భారతి:**రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ప్రచారం గడపగడపకు జోరుగా కొనసాగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలు అమలు అవుతాయని గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు క్లుప్తంగా వివరించారు. చేవెళ్ల మండల పరిధిలోని దుద్దాగు,తల్లారం, మడికట్టు, తంగడుపల్లి, పామెన, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో గడప గడప కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ కార్డ్ లను ప్రజలకు ఒక్కొక్కటిగా వివరించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి మాట్లాడుతూ.. రోజు రోజుకి గ్రామాలలో ప్రజల్లో ఆదరణ పెరుగుతుంది. ఏ గ్రామం లో నైనా ప్రతి ఇంటినీ తట్టిన కాంగ్రెస్ పార్టీకే మా ఓటు వేస్తామని హామీ ఇస్తున్నాం అని ఓటర్స్ చెప్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు.10 సంవత్సరాలలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ చేసింది ఏమీ లేదని గ్రామాలలో అభివృద్ధి శూన్యం అని చెప్పడం జరిగింది. కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో చేవెళ నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ చింపుల సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ల మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్లు దేవర వెంకటరెడ్డి,గోనె ప్రతాపరెడ్డి,వివిధ గ్రామాల ఎంపీటీసీలు,చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు దేవర సమత వెంకటరెడ్డి, మండలంలోని సర్పంచులు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్లో చేరికలు

**బెల్లంపల్లి, విశాల భారతి:**బెల్లంపల్లి పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం వినోద్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ.. 9ఏళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో ఇచ్చిన హామీలు నెరవేర్చక రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు చేసింది ఏమీ లేదని.. చేతకాని ప్రభుత్వాన్ని వెంటనే ప్రజలు, బుద్ధి చెప్తారని అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ ప్రభుత్వంలో బడుగు బలహీన అన్ని వర్గాల, ప్రజలకు న్యాయం జరుగుతుందని వారు అన్నారు. వారు ఇప్పుడు గడ్డం వినోద్ వల్ల బెల్లంపల్లి ప్రజలు బాగుపడతారని నమ్మి మేము కాంగ్రెస్ కండువా ఒప్పుకున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాసర్ల యాదగిరి కుంభాల రాజేష్ బీఆర్ఎస్, నాయకులు 50 మంది బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి



**నారాయణఖేడ్, విశాల భారతి:**దేశం, రాష్ట్రంలో శాంతి భద్రతలు, డవలప్ మెంట్ జరగాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని ఖేడ్ బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జెనవాడే సంగప్ప అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కంగ్టి మండలంలోని భీంరా, నాగూర్(కే), నాగూర్(బీ)వడ్గవ్, రాంతీర్థ్, ఎన్కేమూరి, సిద్ధహంగీర్గా పలు గ్రామాలల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్, స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ లీడర్లు తమ ఆస్తులను పెంచుకున్నారని సంగప్ప అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించని సీఎం మనకు అవసరమా అంటూ ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి,కేజీ టూ పీజీ, దళిత బంధు,గృహ లక్ష్మి ఆసరా పెన్షన్లు ఉద్యోగులకు టైంకు జీతాలు వెయ్యని దద్దమ్మ సీఎం కేసీఆర్ అని ఫ్యామిలీ పార్టీకి పాతి పెట్టాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ కొట్లాటకు కేరాఫ్ అని సంగప్ప పేర్కొన్నారు. ఖేడ్ బీజేపీని గెలిపిస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. సంగప్పకు జనం నిరాజనాలు అందిస్తున్నారు. పెద్ద సంఖ్యలో పార్టీ లీడర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com




# సీఎం కేసీఆర్‌కు తెలంగాణ ఫిలిం ఛాంబర్ సపోర్ట్

- ఆర్.కె.గౌడ్

గత పది సంవత్సరాల నుండి ఫిలిం ఇండస్ట్రీకి ఎంతో సపోర్ట్‌గా ఉండి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి, బీ ఆర్ ఎస్ పార్టీకి సపోర్ట్ చేయాలని మేమందరం నిర్ణయించుకున్నాం. సినీ కార్మికులందరూ కూడా మీ ఏరియాలో ఉండే బి.ఆర్.ఎస్ ఎం.ఎల్.ఏ అభ్యర్థులకు ఈనెల 30న జరిగే పోలింగ్‌లో అందరూ పాల్గొని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుకుంటున్నాం. చిత్ర పరిశ్రమకు ఏ అవసరం ఉన్నా టికెట్ రేట్లు, స్పెషల్ షో, షూటింగ్ లొకేషన్ పర్మిషన్స్, ఇంకా ఎలాంటి అవసరాలున్నా ప్రభుత్వం తరఫున స్పందించి కేటీఆర్, హరీష్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, మాగంటి గోపినాథ్, దానం నాగేందర్, పద్మారావుగౌడ్, ప్రకాష్ గౌడ్ తదితరులు త్వరి తగతిన స్పందించి సీఎం దగ్గరకు తీసుకెళ్ళి సినీ కార్మికులకు కావాల్సిన డబుల్ బెడ్రూమ్స్, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్, ఆసరా ఫించన్లు, దివ్యాంగుల పెన్షన్లు, స్టూడియో రన్ అవ్వడానికి 24 గంటల కరెంట్.. ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం ఇక్కడ ఉండే ప్రజల్లో ఆంధ్ర, తెలంగాణ ఎవరినైనా సోదర భావంతో కలిసి మెలసి ఉండాలని 10 సంవత్సరాలు ఒక్కతాటిపై నడిపించారు. హైదరాబాద్‌లో గత పదేళ్ళ కాలంలో ఒక చిన్న గొడవ కూడా జరగకుండా ఉండే విధంగా నడిపిస్తున్నారు.
సిటీలో సాఫీగా వెళ్ళేందుకు ఫ్లైఓవర్ నిర్మాణం జరిపించారు. మరింత అభివృద్ధి సాధించాలి అంటే బీ ఆర్ ఎస్ కారు గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలంగాణ ఫిలించాంబర్ ఛైర్మన్ డా.ప్రతాని రామకృష్ణగౌడ్ తెలిపారు.



`ఆదిపురుష్`లో సీతాదేవిగా నటించింది కృతి సనోన్. ఈ సినిమా చాలా కోణాల్లో బూమరాంగ్ అవ్వడంతో తీవ్ర విమర్శలొచ్చాయి. దర్శకుడు ఓంరౌత్ అండర్ గ్రౌండ్ కి వెళ్లాడని, రచయితలు ఐపు లేకుండా పోయారని సెటైర్లు వేస్తున్నారు. ఇదిలా ఉంటే వీటన్నిటి ప్రభావం తనపై పడకుండా జాగ్రత్త పడింది కృతి సనోన్. ఈ బ్యూటీ `మిమి` చిత్రంలో నటనకు గాను జాతీయ అవార్డును అందుకోవడం ఒక సంచలనం. ఇప్పుడు కృతి కెరీర్ పూర్తిగా గాడిలో పడింది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఈ భామ రేంజ్ పెంచుకుంది. షిన్వారీ వక్రబుద్ధి పీక్స్! ఇలాంటి సమయంలో కృతి సనన్ ఏం మాట్లాడినా చెల్లుతుంది. దానికి తగ్గట్టుగానే ఈ బ్యూటీ మాట్లాడుతోంది. కృతి సనన్ బాలీవుడ్‌లో నెపోటిజం గురించి ఇప్పుడు ఓపెనైంది. ప్రపంచం ప్రతిభావంతులు, మంచి స్క్రిప్ట్‌ల వైపు మొగ్గు చూపుతోందని కూడా వ్యాఖ్యానించింది. కృతి సనన్ హీరోపంతి చిత్రంతో అరంగేట్రం చేసింది. దీని తరువాత మిమి, ఆదిపురుష్, గణపత్ లాంటి భారీ సినిమాలు చేసింది. పదే పదే కృతి తన సినిమాల ఎంపిక, నటనా నైపుణ్యంతో తన అభిమానులను ఆకట్టుకుంది. కృతి నటనతోనే కాదు.. తన ఆలోచనలు అభిప్రాయాలను ధైర్యంగా వెల్లడించడంలోను పాపులారిటీ పెంచుకుంది. పాపులర్ వోగ్ మ్యాగజైన్‌తో మాట్లాడుతూ కృతి సనన్ బాలీవుడ్‌లో ఎవరైనా నిర్మాత ద్వారా నటీనటులు లాంచ్ అయితే.. సొంత మనుషులకే కాదు.. ప్రతిభావంతులైన వారికి కూడా కొంత చోటు ఇవ్వాలి.. అని వ్యాఖ్యానించింది.

# బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో కృతి సనోన్



# 'రాజు యాదవ్' టైటిల్ సాంగ్

బుల్లి తెర కమల్ హాసన్‌గా పాపులరైన జబర్దస్త్ ఫేమ్ గెటప్ శ్రీను హోల్సమ్ ఎంటర్ టైనర్ 'రాజు యాదవ్' తో హీరోగా ఆరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రం ద్వారా కృష్ణమాచారి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. సాయి వరుణవి క్రియేషన్స్, చరిష్మా డ్రీమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై కె. ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్‌కు అద్భుతమైన స్పందన లభించింది. చిత్ర యూనిట్ ఫస్ట్ సింగిల్-రాజు యాదవ్ చూడు ని విడుదల ద్వారా మ్యూజికల్ జర్నీ ప్రారంభించింది. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బాబీ ఈ పాటని లాంచ్ చేశారు. హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యాజికల్ మెలోడీని అందించగా, రామ్ మిరియాల తన అద్భుతమైన వాయిస్ తో మరింత అందంగా ఆలపిచారు. ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ లిరిసిస్ట్ చంద్రబోస్ లిరిక్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



# స్కిన్ మాఫియాని బయటపెట్టే మై నేమ్ ఈజ్ శృతి

దేశముదురు సినిమాతో తెలుగు చిత్రసీమలో అరంగేట్రం చేసిన హన్సిక అనతికాలంలోనే అగ్రకథానాయికగా గుర్తింపును సొంతం చేసుకున్నది. పలు సూపర్ హిట్ చిత్రాల్లో హీరోయిన్‌గా నటించిన ఆమె కథానాయికగా నటిస్తున్న లేడీ ఓరియెంటెడ్ చిత్రం 'మై నేమ్ ఈజ్ శృతి'. శ్రీనివాస్ ఓంకార్ దర్శకత్వంలో వైష్ణవి ఆర్ట్స్ పతాకంపై బురుగు రమ్య ప్రభాకర్ నిర్మించారు. నవంబర్ 17న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోన్న సందర్భంగా.. హీరోయిన్ హన్సిక మీడియాకు చిత్ర విశేషాలను తెలియజేశారు. హన్సిక మాట్లాడుతూ.. "థ్రిల్లర్ చిత్రాలను చాలా ఎంజాయ్ చేస్తున్నాను. స్కిన్ మాఫియా ముప్పను స్పృశించే డార్క్ థ్రిల్లర్ చిత్రమిది. ఈ నేపథ్యంలో సినిమా చేయడం ఇదే తొలిసారి. నా పాత్ర ఇందులో ఓ ట్రాప్‌లో పడుతుంది. శృతి యాడ్ ఏజెన్సీలో పనిచేస్తోంది. ఆమె తనకు తానుగా బెయిల్ తెచ్చుకుంటుందా? లేదా? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. శృతి ఒక పోరాట యోధురాలు, ఆమెకు ఆత్మవిశ్వాసం ఎక్కువ. దేనికీ వెనకడుగు వేయదు. ఎలాంటి అడ్డంకులు వచ్చినా వాటిని దాటుకుంటూ వెళ్తుంది. అలాంటి శృతికి ఓ భయంకరమైన, అధిగమించలేదని సమస్య ఎదురవుతుంది? దాని నుండి శృతి ఎలా బయటపడింది అనేదే ఈ చిత్ర కాన్సెప్ట్. మా అమ్మ డెర్మటాలజిస్ట్. ఈ సినిమా చేసే క్రమంలో నిజంగా స్కిన్ మాఫియా ఉందా? అని అమ్మను అడిగాను. తను కూడా ఎక్కడో ఇలాంటి ఘటన జరిగినట్లు చదివానని చెప్పింది. ఈ మాఫియా ద్వారా సామాన్యుడి జీవితంలో చీకటి వ్యాపిస్తుంది. ఈ సినిమా కోసం దర్శకుడు శ్రీనివాస్ ఓంకార్ పరిశోధన చేస్తున్న సమయంలో కొన్ని అనుకోని సంఘటనలను ఫేస్ చేశారు. ఇటువంటి సున్నితమైన అంశాన్ని టచ్ చేస్తూ.. సినిమా చేయడం సవాలుతో కూడుకున్న అంశం. ఊహించని ట్విస్ట్‌లతో.. చూస్తున్న ప్రతి ఒక్కరికీ థ్రిల్ ఇస్తుందీ సినిమా. ఇలాంటి థ్రిల్లర్ స్పేస్‌లో భాగమైనందుకు చాలా హ్యాపీగా అనిపించింది. ఫైనల్ అవుట్‌పుట్‌తో చూసి చాలా హ్యాపీ. సాంకేతికంగానూ ఈ సినిమా అందరికీ నచ్చుతుంది. మార్క్ కె రాబిన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ హైలెట్‌గా ఉంటుంది' అని తెలిపారు.

# 'ప్రజాకవి కాళోజీ' బయోపిక్ టీజర్, ట్రైలర్



జైనీ క్రియేషన్స్ పతాకంపై మూలవిరాట్, పద్మ,రాజ్ కుమార్, స్వప్న నటీ నటులుగా అమ్మ నీకు వందనం, క్యాంపస్ అంపశయ్య', ప్రణయ వీధుల్లో', వంటి ప్రయోజనాత్మక 'సినిమాలు తీసిన ప్రభాకర్ జైనీ దర్శకత్వంలో శ్రీమతి విజయలక్ష్మీ జైనీ నిర్మించిన చిత్రం 'ప్రజాకవి కాళోజీ' బయోపిక్!. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని విడుదలకు సిద్దమైన సందర్భంగా చిత్ర టీజర్, ట్రైలర్ ను విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన పీపుల్స్ స్టార్ ఆర్. నారాయణ మూర్తి, రంగారెడ్డి ఇన్కంటాక్స్ చీఫ్ కమీషనర్ నరసింహప్ప, తెలంగాణ సాంస్కృతిక సంచాలకులు మామిడి హరికృష్ణ, నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్ట్ ప్రభు, దర్శకులు వి.యన్ ఆదిత్య, దర్శకులు వేణు ఉడుగుల, రిజిస్ట్రేషన్స్ ఐ.జీ వేముల శ్రీనివాస్, రచయిత్రి అమృత లత లతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన రచయితలు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రజాకవి కాళోజీకి జ్యోతి ప్రజ్వాలన చేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ..బ్రిటీష్ డైరెక్టర్ రిచర్డ్ ఆటిన్ బరో మహాత్మాగాంధీ బయోపిక్ తీసి తన జన్మ ధన్యం చేసుకొన్నాడు. ప్రజాకవి అయిన కాళోజీ నారాయణ అనే వ్యక్తి ఒక మామూలు వ్యక్తి కాదు ఒక శక్తి.తను తెలంగాణ కొరకు ఉద్యమాలే ఊపిరిగా బతికాడు. పేద ప్రజలకొరకు అహర్నిశలు కష్టపడుతూ వారికి అండగా నిలబడిన గొప్ప వ్యక్తి. ప్రపంచంలో ఎం జరిగినా అది తన బాధ గా భావించే శ్రీ శ్రీ గారు కాళోజీ గారు రచించిన నా గొడవ నవల చూసి ఇది కాళోజీ గొడవ కాదు విశ్వ జగత్ గొడవ అన్నారంటే కాళోజీ గారు ఎంత గొప్ప వ్యక్తో మనం అర్థం చేసుకోవచ్చు.

# `జైగణేష్` ఫస్ట్ లుక్ పోస్టర్

మలయాళ స్టార్ ఉన్ని ముకుందన్, మహిమా నంబియార్ జంటగా నటిస్తున్న `జైగణేష్` సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ నేడు విడుదలైంది. రంజిత్ శంకర్ దర్శకత్వంలో యుఎమ్ఎఫ్ & డ్రీమ్స్ ఎన్ బియాండ్ ప్రొడక్షన్ నిర్మాణంలో రూపొందుతోంది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, ఒరియా వంటి ఐదుభాషల్లో థియేటర్లలో, వేసవి 2024 లో విడుదలకాబోతుంది. `జైగణేష్` సినిమా లో ఉన్ని ముకుందన్ పాత్ర అత్యంత ఛాలెంజింగ్‌లో ఒకటిగా చెప్పబడింది, పిల్లలు, పెద్దలు మెచ్చేవిధంగా థ్రిల్లింగ్ బ్యాక్‌డ్రాప్‌తో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో రూపొందుతోంది. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఈ చిత్రం, రంజిత్ శంకర్ కు చెందిన డ్రీమ్స్ ఎన్ బియాండ్ ప్రొడక్షన్స్ ,ఉన్ని ముకుందన్ ఫిలిమ్స్ భాగస్వామ్యంతో రూపొందించబడుతోంది.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.